ప్రత్యక్ష ప్రజా గొంతుక

TGTEL/25/A1032

తెలుగు దినపత్రిక



తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 512 పేజీలు:08 శనివారం21 నవంబర్2026

చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తికి ప్లాంట్!

రూ.20 వేల కోట్లతో పట్టణాల అభివృద్ధికి ప్రణాళికలు!



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమావేశంలో పురపాలక శాఖ ప్రతిపాదనలను సమీక్షించారు. ప్రపంచబ్యాంకు, ఏడీబీ, ఏఐఐబీ, జర్మనీ కేఎఫ్‌డబ్ల్యూ సహకారంతో దాదాపు రూ.20 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను చేపట్టాలని నిర్ణయించారు.ఇందులో భాగంగా వరంగల్‌లో భూగర్భ డ్రైనేజీ, వర్షపు నీటి పారుదల వ్యవస్థ, వరంగల్ కోట కందకం పునరుద్ధరణ, హనుమకొండలో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మురుగునీటిని శుద్ధి చేసి పరిశ్రమలు, టెక్స్‌టైల్ పార్కులకు తిరిగి వినియోగించేలా ప్రత్యేక విధానం రూపొందిస్తున్నారు.అలాగే వరంగల్ మెగా సిటీ పరిధిలో వ్యర్థాల నుంచి 10 నుంచి 12 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్‌తో పాటు బయో సీఎన్‌జీ, ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటుపైనా చర్చించారు. పట్టణాల్లో వరద ముప్పు తగ్గించడం, నీటి వనరుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, నిర్వహణ ఖర్చులు తగ్గించడమే ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యమని సీఎం పేర్కొన్నారు.



భూ రికార్డుల్లో తప్పులకు చెక్!

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రజా ప్రభుత్వం భూ రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.భూముల సరిహద్దులు, విస్తీర్ణం, రెవెన్యూ రికార్డుల్లో ఉన్న వ్యత్యాసాలను శాస్త్రీయంగా గుర్తించి, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు. రైతుల సమక్షంలోనే భూముల కొలతలు చేపట్టి, ప్రతి దశలో వారికి పూర్తి సమాచారం అందించాలని స్పష్టం చేశారు.సీసీఎల్ఏ రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం హైదరాబాద్ మినహా అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భూ రికార్డులను సరిచేసి ప్రతి రైతుకు వివాదరహితమైన భూ హక్కులు కల్పించడమే రీసర్వే ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.



ఏఐ, టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ దూకుడు!

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్‌ను కృత్రిమ మేధ, పరిశోధన, సాంకేతిక ఆధారిత వ్యాపారాలకు అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఐక్యరాజ్యసమితి వేదికగా 1వీ1దీ సంస్థ నిర్వహించిన గ్లోబల్ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి తెలంగాణలో ఐటీ, లైఫ్ సైన్సెస్, ఫార్మా, ఏఐ, అధునాతన తయారీ రంగాల్లో ఉన్న పెట్టుబడి అవకాశాలను అంతర్జాతీయ ప్రతినిధులకు వివరించారు.సాంకేతిక అభివృద్ధి ప్రజల జీవితాల్లోనూ మార్పు తీసుకురావాలని, వైద్యం, విద్య, పర్యావరణ పరిరక్షణ, ఉపాధి రంగాల్లో ఏఐ వినియోగాన్ని పెంచాలని అన్నారు. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందిస్తూ, వారి ఆలోచనలను ప్రపంచస్థాయి ఆవిష్కరణలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు.తెలంగాణలో పెట్టుబడులు పెట్టి రైజింగ్ తెలంగాణ లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానం పలికారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధికి అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం!

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణను 2047 నాటికి దేశ ఆర్థికాభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ రూపొందించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ వంటి ప్రాజెక్టులతో ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకువస్తామన్నారు. గత మూడేళ్లలో 65 శాతం కార్యక్రమాలు అమలు చేశామని, మిగిలిన వాటిని రెండేళ్లలో పూర్తి చేస్తామని వెల్లడించారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు జరిగే తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆహ్వానించారు.విద్యారంగంలో సంస్కరణలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు పాఠశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల డ్రాపౌట్స్ తగ్గించేందుకు ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్య పరిధిలోకి తీసుకొచ్చే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.

ప్రత్యక్ష ప్రజా గొంతుక
TGTEL/25/A1032

కావలి గణేష్ చొరవతో చిన్న చెరువు కట్టపై చెట్ల సమస్యకు పరిష్కారం

-రైతులు, స్థానిక ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారిన చెట్ల తొలగింపునకు చర్యలుకుత్బుల్లాపూర్ ప్రతినిధి, నవంబర్ 20 (ప్రజా గొంతుక)కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 296వ డివిజన్ పరిధిలోని దుండిగల్ గ్రామ చిన్న చెరువు కట్టపై పెరిగిన చెట్ల కారణంగా రైతులు, స్థానిక ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను మాజీ సర్పంచ్ కావాలి గణేష్ పరిష్కరించారు.చెరువు కట్టపై చెట్లు పెరగడంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్న విషయాన్ని గుర్తించిన మాజీ సర్పంచ్ కావాలి గణేష్ సమస్యను పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చొరవ చూపడంతో చెరువు కట్టపై ఉన్న ఇబ్బందులకు పరిష్కారం లభించింది. దీంతో రైతులు, స్థానిక ప్రజలు ఊరట చెందారు.ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి స్పందిస్తూ చొరవ చూపిన మాజీ సర్పంచ్ కావాలి గణేష్ చర్యలను స్థానికులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పండుగ శ్రీశైలం ముదిరాజ్, వాపుల శ్రీనివాస్, దొంతి మహేష్ ముదిరాజ్, సిరిగల్ల బాబు తదితరులు పాల్గొన్నారు.



కార్తీక పౌర్ణమి వేడుకలకు నల్లగుట్ట ఆలయంలో ఘన ఏర్పాట్లు!

భక్తులకు ఆధ్యాత్మిక విందు.. పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, నవంబర్ 20 (ప్రజా గొంతుక)కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధిలోని శ్రీ నల్లగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు దేవస్థాన కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్న వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దేవస్థాన కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి దైవకృపకు పాత్రులు కావాలని కూన శ్రీశైలం గౌడ్ కోరారు.అదేవిధంగా కార్తీక పౌర్ణమి పర్వదినాన దేవస్థాన ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం సైతం నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు వెల్లడించారు. భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించేలా, ఆలయ ప్రాంగణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేకేఎమ్ ట్రస్ట్ చైర్మన్, మేడ్చల్--మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్, పాండు గౌడ్, కూన జై కుమార్ గౌడ్, దేవస్థాన కమిటీ సభ్యులు అమర ఇంద్రసేన గుప్తా, ఇంద్రసేన రెడ్డి, శ్రీరాములు, ఆర్. యాదగిరి, నరసింహ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



58 మందికి పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మండలంలోని ఆర్. కొత్తగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో 58 మందికి పింఛన్ మంజూరు పత్రాలను గ్రామ సర్పంచ్ తుర్రం రవికుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వార్డు సభ్యులు కనితి రజిని,కారం సుధాకర్ మాట్లాడుతూ.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమానికి,మండలాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. పేద ప్రజల కన్నీళ్లు తుడవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.చర్ల మండల పరిధిలోని ఆర్. కొత్తగూడెం గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు.ప్రజా ప్రభుత్వం సన్న వడ్లకు రూ.500 బోనస్,కొత్త రేషన్ కార్డుల పంపిణీ, పేదల సొంతింటి కలను నెరవేర్చే ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుర్రం రవికుమార్,ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జున్ రావు,పంచాయతీ కార్యదర్శి శోభారాణి,వార్డు సభ్యులు కనితి రజిని, కారం సుధాకర్,ఏలేసు,చింతకాయల రవీందర్.చింతకాయల స్వరూప, పూజారి సంధ్య తదితరులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మర్మాములలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం!!
లబ్ధిదారులకు బీమా పత్రాలు అందజేసిన సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ గౌడ్.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్20::మద్దూరు(దూల్మిట్ట)::పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని మర్మాముల గ్రామంలో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఈ పథకాన్ని గ్రామంలో సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు బీమా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినా ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఈ పథకం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా గ్రామపంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూరు ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ రహీం, గ్రామ ప్రత్యేక అధికారి ఏవో రామకృష్ణ, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏపీవో మంజుల, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి, పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.





మండలంలో భూ రీసర్వే కార్యక్రమం ప్రారంభం

నర్మెట్ట, నవంబర్ 20 (ప్రజా గొంతుక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ రీసర్వే కార్యక్రమాన్ని నర్మెట్ట మండలం బొమ్మకూర్ గ్రామంలో గురువారం ప్రారంభించారు. గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి నర్మెట్ట తాసిల్దార్ రామానుజ చారి భూ రీసర్వేను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతుల భూములకు సంబంధించిన వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, భూమి హద్దులు, సర్వే నంబర్లు, విస్తీర్ణంలో ఉన్న తేడాలను సరిచేయడం, రికార్డులను ఆధునిక పద్ధతిలో నవీకరించడం ఈ భూ రీసర్వే ముఖ్య ఉద్దేశ్యమని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ప్రతి రైతు తన భూమికి సంబంధించిన సరైన కొలతలు, స్పష్టమైన హద్దులు పొందే విధంగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రైతులు తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలు, ఇతర రికార్డులను సిద్ధంగా ఉంచుకొని సర్వే సిబ్బందికి సహకరించాలని అధికారులు కోరారు. గ్రామంలోని ప్రతి సర్వే నంబర్ ను ఆధునిక పరికరాలతో కొలిచి, రైతుల సమక్షంలోనే హద్దులు నిర్ణయిస్తామని సర్వేయర్లు తెలిపారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే సర్వే సమయంలోనే తెలియజే

చర్ల విద్యారంగానికి కాంగ్రెస్ ఇచ్చిన హామీని నెరవేర్చాలి!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను విద్యార్థి రక్షణ సంఘం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా సంఘం డివిజన్ అధ్యక్షుడు బోయిళ్ల సాంబశివరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ, విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు వెంకటాపురం, వాజేడు, చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో ఇంటర్మీడియట్ విద్య పూర్తయిన అనంతరం అనేకమంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావాలంటే చర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు.ఏళ్ల తరబడి విద్యార్థులు, ప్రజలు డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం పోరాటం చేస్తున్నప్పటికీ పాలకుల నుంచి సరైన స్పందన రావడం లేదన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరిస్తున్నాయని విమర్శించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సైతం ఇచ్చిన హామీని ఇప్పటివరకు నెరవేర్చలేదని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి ఏజెన్సీ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థులు, ప్రజలు, మేధావులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి రక్షణ సంఘం నాయకులు రుద్ర, ప్రశాంత్, గోవింద్, కృపాకర్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్.. ఇందిరమ్మ ఆత్మ కూడా క్షోభిస్తుంది

-ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, నవంబర్ 20 (ప్రజా గొంతుక) సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ, అమలులో మాత్రం పూర్తిగా విఫలమవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును చూసి ఇందిరమ్మ ఆత్మ కూడా క్షోభిస్తుందని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేరుతో మరోసారి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ విధానాలపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రైతులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, గౌడన్నలు, నేతన్నలు, ఇతర కార్మిక వర్గాలకు అమలవుతున్న బీమా, సంక్షేమ పథకాలను సక్రమంగా కొనసాగించలేని ప్రభుత్వం కొత్త పథకాల పేరుతో ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే అమల్లో ఉన్న పథకాలకు ప్రీమియం చెల్లించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ, మరోసారి ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. మహిళలకు నెలకు రూ. 2,500, వృద్ధులకు రూ. 6,000 పెన్షన్, వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు, 13 డిక్లరేషన్ల అమలు వంటి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, వాటి అమలులో ఇప్పటికీ పూర్తిస్థాయిలో చిత్తశుద్ధి చూపడం లేదని మండిపడ్డారు. సంక్షేమ పథకాల అమలుకు నిధులు లేవంటూ చేతులెత్తేస్తున్న ప్రభుత్వం, మరోవైపు ఇందిరమ్మ పేరుతో కొత్త పథకాలను ప్రకటిస్తూ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తోందని విమర్శించారు. పథకాల పేర్లతో ప్రచారం చేసుకోవడం తప్ప, అర్హులైన ప్రజలకు వాటి ప్రయోజనాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కంటే సొంత కాంట్రాక్టులు, కమిషన్లకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలే అంగీకరిస్తున్న పరిస్థితులు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ పేరుతో పథకాలు ప్రకటిస్తూ వాటి అమలులో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును చూసి ఇందిరమ్మ ఆత్మ కూడా క్షోభించే పరిస్థితి ఏర్పడిందని కేపీ.వివేకానంద్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రశ్నిస్తుందని, ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.





సంక్షేమానికి మరో అడుగు జాలపల్లిలో ఇందిరమ్మ బీమా ప్రారంభం.అర్హులందరికీ పథకం అందిస్తాం.. సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్!

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) నవంబర్20::మద్దూరు(దూల్మిట్ట):: పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దూల్మిట్ట మండలం జాలపల్లి గ్రామంలో ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్ ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోకుండా జీవిత బీమా ద్వారా భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇలాంటి పథకాలు నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పథకానికి సంబంధించి ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా అధికారులకు అవసరమైన వివరాలు అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఫహీం, ఎంపీఓ మోహన్, ఉపసర్పంచ్ పరుశరాం గౌడ్, వార్డు సభ్యులు, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్, ఆపరేటర్లు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి - కంతి ఆంజనేయులు

నర్మెట్ట, నవంబర్ 20 (ప్రజా గొంతుక): సిద్దిపేటలో జరిగిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై, మాజీ మంత్రి హరీష్ రావు పై చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ జనగామ జిల్లా కన్వీనర్, సర్పంచుల ఫోరం నర్మెట్ట మండల అధ్యక్షుడు, వెల్దండ సర్పంచ్ కంతి ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి విమర్శలు చేసేటప్పుడు హుందాతనం, బాధ్యత పాటించాలి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు పై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన అమరుడు శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ పట్ల బీఆర్ఎస్ చూపించిన ఆప్యాయత, గౌరవాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు సహా ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం ఎదురుచూస్తున్నారని. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్ నాయకుల పై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ప్రజలు మాటలు కాదు చేతులు కోరుకుంటున్నారని, రాజకీయ కక్షలు కాదు అభివృద్ధి కోరుకుంటున్నారని. రేవంత్ రెడ్డి వ్యక్తిగత, అనుచిత వ్యాఖ్యలు మానుకొని తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.





ఆపదలో అండగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి! మృతుల కుటుంబాలకు పరామర్శ, ఆర్థిక భరోసా.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్20::మద్దూరు(ధూల్మిట్ట):: మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, విద్యాప్రదాత, రిటైర్డ్ ఉపాధ్యాయుడు ప్రతికంఠ రామ్మూర్తి ఇటీవల మృతి చెందడంతో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శుక్రవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన చిలుక బాబు మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. తన తరఫున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మారెళ్ల భాస్కర్ రెడ్డి ద్వారా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు పార్టీ నాయకులు ధైర్యం చెప్పి, కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం సామాజిక బాధ్యతకు నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు దాసరి పద్మారెడ్డి, రామడుగు బాలరాజు, ఉపాధ్యక్షుడు జీడికంటి సురేష్, కార్యదర్శి భూషణమైన రాజు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భరోసా

అర్హులైన ప్రతి ఒక్కరూ పథకంలో పేర్లు నమోదు చేసుకోవాలి -- స్వర్ణ జేమ్స్ సునీల్ కుమార్ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 20/భద్రాద్రి కొత్తగూడెం

జిల్లా : కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ చుంచుపల్లి మండల అధ్యక్షుడు స్వర్ణ జేమ్స్ సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు స్వర్ణ జేమ్స్ సునీల్ కుమార్ చుంచుపల్లి మండలంలోని రాంపురం, పెనగడప, అంబేద్కర్ నగర్, గౌతమ్‌పూర్, ధన్‌బాద్, 3 ఇంక్లైన్, ప్రశాంతినగర్, పెనుబల్లి గ్రామపంచాయతీల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పథకం ఉద్దేశం, ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా రూ. 5 లక్షల బీమా సాయం అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు ఈ ఆర్థిక సాయం ఎంతో అండగా నిలుస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పథకంలో పేర్లు నమోదు చేసుకుని ప్రయోజనం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధన్‌బాద్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ప్రేమ్ కుమార్ ప్రత్యేకంగా పాల్గొని గ్రామస్తులకు పథకం వివరాలను తెలియజేశారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించి, అర్హులైన వారందరికీ ప్రయోజనం చేకూరేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అచ్చా నాగరాజు, జె. రాజేష్, కీర్తి కుమార్, డానియల్, సర్పంచ్ అనిత, ఉపసర్పంచ్‌లు గోరే బాబు, నాసిర్, మన్నె శ్రీను, కట్ట నరసింహారావు, కొలిపాక సత్తి, అబ్బులు, రెడ్డి, కాంపల్లి శ్రీను, బుచ్చ, గాంధీ, కనకరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





దేవరకొండ మున్సిపల్ కార్మికురాలి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం ఎఐటిబ.

ప్రజా గొంతుక నవంబర్ 20 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్
నల్లగొండ మున్సిపాలిటీలో పారిశుద్ధ కార్మికురాలి పై దాడి చేసి కులం పేరుతో దుర్భాషలాడిన దుండగునిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు మున్సిపల్ అధికారులు ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కార్మికులకు భద్రత కల్పించాలని వారు అధికారులు కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు వాడపల్లి యాదగిరి మున్సిపల్ కార్మికులు పొట్ట తారమ్మ పొట్ట ముత్తమ్మ అంకురి విజయ వసుకుల వెంకటమ్మ అంకురి మల్లమ్మ చిత్రం మల్లమ్మ సురేష్ అంకురి శ్రీకాంతు అంకూరి బిక్షపతి ప్రశాంత్ అంకురి రాంబాబు ఏసోబు సంద గళ్ళ లక్ష్మయ్య సతీష్ తదితరులు పాల్గొన్నారు

ప్రత్యక్ష ప్రజా గొంతుక
TGTEL/25/A1032




ఇబ్రహీంపేట బ్రిడ్జి వద్ద కంపచెట్లు, చెత్తాచెదారం తొలగింపు....

వాహనదారుల ఇబ్బందులను వెంటనే పరిష్కరించిన హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి.... ప్రజా గొంతుక న్యూస్ హాలియా) నవంబర్:20 హాలియా మున్సిపాలిటీలోని ఇబ్రహీంపేట బ్రిడ్జి వద్ద నుంచి హజారీగూడెం రోడ్డుకు వెళ్లే మార్గంలో కంపచెట్లు,చెత్తాచెదారం పేరుకుపోవడంతో హాలియా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై కంపచెట్లు విస్తరించడంతో రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయని హాలియా స్థానికులు హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారుదీనిపై వెంటనే స్పందించిన చైర్మన్ చింతల చంద్రారెడ్డిసంబంధిత పారిశుద్ధ్య కార్మికులను అక్కడికి పిలిపించి అక్కడనే ఉండి రహదారికి ఇరువైపులా ఉన్న కంపచెట్లను, చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేయించారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలు జరగకుండా తక్షణ చర్యలు చేపట్టారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వెంటనే పరిష్కరించడమే లక్ష్యంగా మున్సిపాలిటీ పాలకవర్గం పనిచేస్తుందని ఈ సందర్భంగా చైర్మన్ తెలిపారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం



కుత్బుల్లాపూర్ ప్రతినిధి, నవంబర్ 20 (ప్రజా గొంతుక) రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణించిన సందర్భంలో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా రూ.5 లక్షల జీవిత బీమా సహాయం అందించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ముఖ్య ఉద్దేశ్యమని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జోనల్ కమిషనర్లు రాధిక గుప్తా, సంచిత్ గంగ్వార్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆలియాబాద్ మున్సిపల్ చైర్మన్ శిరిషా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా 4 నుంచి 5 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయగా, మల్కాజిగిరి పరిధిలో 25 వేల మందికి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 72 వేల మందికి పెన్షన్లు అందాయని వివరించారు. పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపు, ఇళ్ల నిర్మాణం, ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను విస్తృతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేందుకు నెల రోజుల పాటు వార్డులు, గ్రామాల్లో ప్రత్యేక నమోదు క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల కుటుంబ పెద్ద పేరు మీద రూ.5 లక్షల జీవిత బీమా కవరేజీ కల్పిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా, తమ జీవనాన్ని కొనసాగించేందుకు ఈ పథకం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ పథకం యూనివర్సల్ కవరేజ్ విధానంలో అమలవుతుందని, రేషన్ కార్డు ఉన్నా లేకున్నా ప్రతి కుటుంబం అర్హత పొందుతుందని స్పష్టం చేశారు.బీమా మొత్తానికి సంబంధించి కుటుంబ సభ్యుల్లో ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకునే వెసులుబాటు ఉందని, భార్య, కుమార్తె, కుమారుడు తదితర కుటుంబ సభ్యులకు మొత్తం 100 శాతం బీమా వాటాను ఏ నిష్పత్తిలో కేటాయించాలన్న నిర్ణయం కుటుంబానికే ఉంటుందని వివరించారు. కుటుంబంలో మైనర్లు ఉంటే వారి సంరక్షకుల వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు.



కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏశమోని కుమార్

(ప్రజాగొంతుక మహేశ్వరం నవంబర్ 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పెద్దపులి నాగారం గ్రామ బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఏశమోని కుమార్ కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు, జరుగుతున్న అవినీతి అంశాలను కేఎల్ఆర్ దృష్టికి తీసుకెళ్లి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై సానుకూలంగా స్పందించిన కేఎల్ఆర్, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు.

జగద్గిరిగుట్ట డివిజన్‌లో రూ.4 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

-పలు కాలనీల్లో నూతన రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, నవంబర్ 20 (ప్రజా గొంతుక)



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో రూ.4 కోట్ల నిధులతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. డివిజన్‌లోని పలు కాలనీల్లో రోడ్ల అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.126–జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని దేవమ్మ బస్తీ, మైసమ్మ నగర్, వాంబే కాలనీ, భూదేవి హిల్స్, మగ్దంనగర్, సీసాల బస్తీ, రింగ్ బస్తీ, భగత్ సింగ్ మార్గ్ తదితర ప్రాంతాల్లో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఆయా ప్రాంతాల్లో స్థానికులతో కలిసి పనుల వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ, మౌలిక వసతుల అభివృద్ధితోనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.జగద్గిరిగుట్ట డివిజన్‌లో రోడ్ల సమస్యలను పరిష్కరించడంతో పాటు రానున్న రోజుల్లో ప్రతి కాలనీలో పూర్తిస్థాయి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, పార్టీ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక కాలనీల ప్రతినిధులు బసవేశ్వర్, మహేందర్, బ్రహ్మానంద చారి, ముఖేష్, రవి సాగర్, విటల్, త్రివేణి, మల్లాచారి, సురేష్, రాము, ముంతాజ్ అలీ, పాషా బాయ్, రాములు, రషీద్, ఆజమ్, మహమూద్, హాజీ, చంద్రశేఖర్, రాజేష్, విగ్నేష్, గణేష్ గౌడ్, పాపులు గౌడ్, యాదగిరి, మల్లారెడ్డి, శోభ, మంజుల, సీనియర్ నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు మెట్ల శీను, శశిధర్, జై హింద్, సాజిత్, ముంతాజ్, నాగరాజు, కయ్యూం, ఎర్ర లక్ష్మయ్య, మహేందర్, మహమ్మద్, సన్నీ, కన్నప్ప, అయోధ్య, అంజయ్య, పరశురాం, శీను తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ భీమాతో ఆర్థిక చేయూత

ప్రజాగొంతుక న్యూస్ (తాండూర్)...రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంతో ప్రతి కుటుంబానికి ఆర్థిక చేయూత అందుతుందని నాయకులు సూచించారు. శుక్రవారం తాండూర్ మండలంలోని నీలాయపల్లి గ్రామపంచాయతీలో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మదర్ గౌడ్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా కుటుంబానికి అండగా ఉండే కుటుంబ పెద్ద అనుకొని పరిస్థితి మరణజస్తే ఈ బీమా వల్ల ఎంతో కొంత భరోసా కలుగుతుందన్నారు. అనంతరం కరపత్రాలు, పోస్టర్లను ఆవిష్కరించారు.18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, డీసీసీ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సల్వాజి మహేందర్రావు, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, మాజీ జెడ్పీటీసీ సాలిగామ బానయ్య, ఎంఈఓ శ్రీనివాస్, సర్పంచ్లు లక్ష్మీనారాయణ, వెంకటేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

గుడ్‌పల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

పశువులకు ఉచిత వైద్య పరీక్షలు, టీకాలు -- పశువైద్యాధికారి డాక్టర్ సునీల్ దత్ జహీరాబాద్, నవంబర్ 20: ప్రజా గొంతుక ప్రతినిధి సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలంలోని గుడ్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలో నవంబర్ 20న తెలంగాణ ప్రభుత్వం జిల్లా పశుగణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో ఆవులు, గేదెలకు గర్భకోశ సంబంధిత చికిత్సలు, ఎదకు వచ్చిన పశువులకు అవసరమైన చికిత్సలు, లేగదూడలకు నట్టల నివారణ మందులు, ఎడ్లకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, మేకలు, గొర్రెలకు అవసరమైన టీకాలను ఉచితంగా అందించారు.ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ సునీల్ దత్ మాట్లాడుతూ.. పశుపోషకులు పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పుట్టిన లేగదూడలకు 10 రోజుల వయస్సు నుంచి, అనంతరం 20 రోజుల వ్యవధిలో, ఆ తర్వాత నెలకు ఒకసారి, ఆరు నెలల వయస్సు వచ్చే వరకు క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు వేయించాలని తెలిపారు. ఇలా చేయడం వల్ల లేగదూడల మరణాలను సుమారు 70 శాతం వరకు తగ్గించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ కల్వ సుదర్శన్ రెడ్డి, ఉపసర్పంచ్ మహమ్మద్ మన్నన్, మండల పశువైద్య నిపుణులు డాక్టర్ సునీల్ దత్, ఎల్ఎస్ఏ నరేష్, సంగారెడ్డి జిల్లా గోపాలమిత్ర సూపర్‌వైజర్ అర్జునయ్య, శంకర్ (ఓఎస్), రాణమ్మ (ఓఎస్), కృష్ణ ప్రసాద్, కపిల్ (పశుమిత్ర), శీను (గోపాలమిత్ర)తో పాటు స్థానిక పశుపోషకులు, రైతులు పాల్గొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పశుసంపద అభివృద్ధికి, పశువుల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.



గ్రామీణ ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి.....



నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజా గొంతుక న్యూస్ నవంబర్:20 నల్గొండలో వీఖీ×చీ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమంనల్గొండ: గ్రామీణ ప్రాంత ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించి, సూక్ష్మ ఆర్థిక సేవలపై అవగాహన కల్పించేందుకు మైక్రోఫైనాన్స్ ఇండస్ట్రీ నెట్‌వర్క్ (వీఖీ×చీ) ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ జిల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (=దీ×) గుర్తింపు పొందిన స్వీయ నియంత్రణ సంస్థ అయిన వీఖీ×చీ, మైక్రోఫైనాన్స్ అవగాహన కార్యక్రమం (వీఖీఏ్రూ)లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.గ్రామీణ ప్రాంతాలు, ఆర్థిక సేవలు పూర్తిస్థాయిలో అందని వర్గాలకు ఆర్థిక సేవలపై అవగాహన కల్పించడం, బాధ్యతాయుతమైన రుణ వినియోగాన్ని ప్రోత్సహించడం, ఖాతాదారుల హక్కులు, ఆర్థిక భద్రతపై చైతన్యం తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా నల్గొండ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ూణవీ) టి. శ్రామిక్, వీఖీ×చీ వైస్ ప్రెసిడెంట్ పి.ఎం. కమలేష్ మాట్లాడుతూ.. వీఖీ×చీ సభ్య సంస్థలన్నీ =దీ× నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. రుణగ్రహీతలు తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవడంతో పాటు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని సూచించారు. =దీ× నియంత్రణలో ఉన్న గుర్తింపు పొందిన సంస్థల నుంచే రుణాలు తీసుకోవాలని, అధిక వడ్డీలు వసూలు చేసే అనధికారిక రుణదాతలను ఆశ్రయించవద్దని సూచించారు.అదేవిధంగా రుణమాఫీ జరుగుతుందంటూ వచ్చే తప్పుడు ప్రచారాలు, వదంతులను నమ్మి రుణ వాయిదాల చెల్లింపులను నిలిపివేయవద్దని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆర్థిక లావాదేవీల సమయంలో జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్‌చార్జ్ రియాజ్, వీఖీ×చీ ప్రతినిధి కమలేష్, ాడు ప్రతినిధి ఆనంద్ తదితరులు పాల్గొని ఆర్థిక అక్షరాస్యత, రుణాల వినియోగం, సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు.



కొలాం సేవా సంఘం ఎన్నిక..

ప్రజాగొంతుక న్యూస్ (తాండూర్)..మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని నర్సాపూర్లో ఏర్పాటు చేసిన ఆదిమ గిరిజన కొలాం సేవా సంఘం కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. కొలాం సంఘం సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదిమ గిరిజన కొలాం సేవా సంఘం మండల గౌరవ అధ్యక్షుడిగా ఆత్రం బక్కయ్య, అధ్యక్షులుగా ఆత్రం కన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా టేకం రాజు, ఉపాధ్యక్షులుగా టేకం బక్కయ్య, కోశాధికారి సంబురావు, సలహాదారుడిగా సిడాం భీమ్రావు, కమిటీ సభ్యులుగా జలపతి, భీమ్రావులను ఎన్నుకున్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా



-జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డిరంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 20 (ప్రజా గొంతుక) శుక్రవారం చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి,రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా రక్షణ కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన లక్ష్యమని, కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా లేదా సహజంగా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పటికే రైతులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, నిర్మాణ రంగ కార్మికులకు వివిధ బీమా పథకాలు అమలులో ఉన్నాయని, ఆయా పథకాల పరిధిలోకి రాని కుటుంబాలకు సైతం బీమా రక్షణ కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులతో సహా అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ పథకం కింద 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన కుటుంబంలో సంపాదించే వ్యక్తి పేరున జీవిత బీమా నమోదు చేసుకోవచ్చని, బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో నామినీకి రూ. 5 లక్షల పరిహారం అందజేయడం జరుగుతుందని వివరించారు. ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని, ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసినప్పుడు వారికి అందాల్సిన బీమా మొత్తంలో వాటాలను నిర్దిష్ట శాతాల్లో నమోదు చేయాలని తెలిపారు. మైనర్‌ను నామినీగా ఎంపిక చేసినప్పుడు సంరక్షకుడి వివరాలను కూడా నమోదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల పరిధిలో ప్రత్యేక బృందాల ద్వారా నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి బృందంలో మండల స్థాయి అధికారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, కంప్యూటర్ ఆపరేటర్, హెల్ప్ డెస్క్ ఇన్‌చార్జి ఉంటారని, ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తారని చెప్పారు. నమోదు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతుందని, అర్హులు బీమా చేయించుకునే వ్యక్తి ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులతో పాటు కుటుంబ సభ్యులు, నామినీల వివరాలతో శిబిరాలకు హాజరుకావాలని సూచించారు.జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో నెల రోజుల్లో నమోదు ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ పాలకవర్గాలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించాలని కోరారు. రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ నమోదు కార్యక్రమం చేపడుతున్నామని, రేషన్ కార్డు ఉన్నవారు తమకు అనుకూలమైన ప్రాంతంలో కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రత్యేక నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

గ్రామసభలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాపై చర్చ

ప్రజా గొంతుక / న్యూస్ / హత్నూర / నవంబర్ 20: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని హత్నూర గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ ఎల్లయ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్లయ్య మాట్లాడుతూ.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందని, ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెక్క మానస రవీంద్ర గౌడ్ సీనియర్ నాయకుడు పండుగ రవికుమార్ వారు మెంబరు ఎన్ నగే ష్ పొట్లగల కృష్ణ పి ప్రవీణ్ పండుగ శేఖర్ కె రవి కుమార్ అంగన్వాడి టీచర్ నర్సులు గ్రామ పెద్దలు ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

నిరుపేదలకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా

- 14వ వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రారంభం 14వ వార్డు కౌన్సిలర్ ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్ చౌటుప్పల్:(ప్రజా గొంతుక)



నిరుపేదల కుటుంబాలకు ప్రభుత్వం ధీమా కల్పించేందుకే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రవేశపెట్టిందని 14వ వార్డు కౌన్సిలర్ ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 14వ వార్డులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని కౌన్సిలర్ ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్, కో-ఆప్షన్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్ తో కలిసి శు క్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జ్యోతి రమేష్ గౌడ్ మాట్లాడుతూ పేదల పక్షాన ఆలోచించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. నిరుపేదల కుటుంబాలలో యజమాని మృతిచెందితే, కుటుంబ సభ్యులకు భీమా వర్తించేలా ప్రభుత్వం ఈ బీమాను తీసుకువచ్చిందన్నారు.రూ. 5లక్షల బీమా ప్రయోజనం అందించడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ డైరెక్టర్ వర్కాల రవి, వార్డు ఇంచార్జ్ బొంగు వెంకటేష్, ఊదరి స్వామినాధం, వార్డు ప్రజలు కామిశెట్టి చంద్రశేఖర్, వరగంటి శ్రీను, వరగంటి భాను, ఎస్ కే మున్నా, చెరుకు రాజు, జిట్టగోని శ్రీను, తడకమళ్ళ శ్రీనివాస్ గుప్త, చెన్నగోని శివ గౌడ్, అప్పిడి శేఖర్ రెడ్డి, ఊడుగు నవీన్ కుమార్, జోర్రిగల ఆంజనేయులు, కొయ్యల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ఇందిరమ్మ భరోసా

రూ.5 లక్షల జీవిత బీమా ప్రారంభంమహబూబాబాద్ జిల్లా, ప్రజా గొంతుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా, రూ.5 లక్షల బీమా పథకాన్ని మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్, మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్, మున్సిపల్ కమిషనర్ ఎం.వినోద్ కుమార్ పాల్గొని పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే గొప్ప సంక్షేమ కార్యక్రమమే ఈ పథకమని పేర్కొన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోయినప్పుడు, ఆ కుటుంబం ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను తగ్గించేందుకు రూ.5 లక్షల బీమా సాయం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడమే ఈ పథకం లక్ష్యమని వివరించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకం వివరాలు తెలుసుకొని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుర్ణపు సోమయ్య, పట్టణంలోని పలు వార్డుల కాంగ్రెస్, సిపిఎం పార్టీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, పథకం నమోదుదారులు, మున్సిపల్ శాఖ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మట్టితో ఇటుకలు తయారు చేసే కార్మికుల బతుకులు ప్లాస్టిక్ గుడిసెల్లో..

యజమానులేమో అద్దాల మేడల్లో!

జహీరాబాద్ నవంబర్ 20 ప్రజా గొంతుక ప్రతినిధి మట్టితో ఇటుకలు తయారు చేస్తూ నిత్యం శ్రమించే కార్మికుల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని, కష్టపడి పనిచేసే కార్మికులు కనీస వసతులు లేని ప్లాస్టిక్ గుడిసెల్లో జీవనం సాగిస్తుంటే, అదే మట్టితో ఇటుకలు తయారు చేసి విక్రయించే కంపెనీల యజమానులు మాత్రం అద్దాల మేడల్లో విలాసవంతమైన జీవితాలు గడుపుతున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఇటుక బట్టీల పేరుతో మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు చేపడుతున్నారనే విమర్శలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కార్మికుల శ్రమతో కోట్లాది రూపాయల వ్యాపారం సాగిస్తున్న యజమానులు వారి సంక్షేమం, నివాస సౌకర్యాలు, కనీస హక్కుల విషయంలో తగిన శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి మైనింగ్‌కు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇటుక బట్టీలు, కంపెనీలపై సంబంధిత మైనింగ్, రెవెన్యూ, కార్మిక శాఖ అధికారులు వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలి. అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ప్లాస్టిక్ గుడిసెల్లో జీవనం సాగిస్తున్న కార్మికులకు కనీస వసతులు కల్పించి, వారి శ్రమకు తగిన గౌరవం, న్యాయమైన వేతనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



పెన్షన్ల ప్రొసీడింగ్ కాపీ పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన కేఎల్ఆర్

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి -- అధికారులకు సూచన

(ప్రజా గొంతుక మహేశ్వరం నవంబర్ 20:) మహేశ్వరం నియోజకవర్గంలో రేపు (నవంబర్ 21) జరగనున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి ఖాకీ ఈశ్వర్ ఫంక్షన్ హాల్‌లో చేపడుతున్న ఏర్పాట్లను మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) సంబంధిత ఆర్డీవోతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహించనున్న ప్రాంగణంలో చేపడుతున్న ఏర్పాట్లు, లబ్ధిదారులకు కల్పించాల్సిన సౌకర్యాలు, అధికారుల సమన్వయం, పెన్షన్ల పంపిణీ ప్రక్రియకు సంబంధించిన అంశాలను ఆయన స్వయంగా పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి హాజరయ్యే వృద్ధులు, దివ్యాంగులు, ఇతర పెన్షన్ లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ముఖ్యంగా లబ్ధిదారులకు తాగునీరు, కూర్చునేందుకు తగిన సౌకర్యాలు, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, పెన్షన్ల పంపిణీ ప్రక్రియ ఎలాంటి జాప్యం లేకుండా సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద కుటుంబాలకు పెన్షన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గౌరవప్రదమైన వాతావరణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. ప్రజలకు అందించే ప్రతి సంక్షేమ కార్యక్రమం పారదర్శకంగా, బాధ్యతాయుతంగా జరగాలని అధికారులకు సూచించారు.రేపు జరగనున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం అధికారులకు సహకరిస్తూ లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని లక్ష్మారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





కందుకూరులో వైద్య సేవలకు మరో ముందడుగు! - కెఎల్ఆర్

(ప్రజాగొంతుక మహేశ్వరం నవంబర్ 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కే ఎల్ ఆర్) ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ..."ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో శ్రీహిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది. వైద్యులు సేవాభావంతో, అంకితభావంతో పనిచేస్తూ పేద మరియు సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి. ఈ ఆసుపత్రి కందుకూర్ మండల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడాలని, వైద్య రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కందుకూర్ మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వైద్యులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రజలకు మెరుగైన వైద్యం... ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం!

కొండగట్టు ఆంజనేయ స్వామి నిజరూప దర్శనం చేసుకోవడం పూర్వజన్మ సుకృతం :: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

ప్రజా గొంతుక: మల్యాల :ప్రతినిధి.కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి నిజరూప దర్శనం చేసుకోవడం తన పూర్వజన్మ సుకృతమని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంతో పాటు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసే శక్తిని ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరింత బలాన్ని ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.శుక్రవారం జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన నిజరూప దర్శన కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆహ్వానం మేరకు కొండగట్టు ఆంజనేయ స్వామి నిజరూప దర్శనం చేసుకోవడానికి రావడం జరిగిందని తెలిపారు. 60 సంవత్సరాలకు ఒకసారి స్వామివారి విగ్రహానికి ఉన్న చందనాన్ని తొలగించడం జరుగుతుందని, ఇలాంటి అరుదైన సందర్భంలో స్వామివారి నిజరూప దర్శనం చేసుకునే అవకాశం లభించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ పవిత్రమైన దర్శన భాగ్యాన్ని కల్పించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, స్థానిక నాయకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూలిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న అనేక ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి వందల కోట్ల రూపాయలు విడుదల చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. నేడు స్వామివారి నిజరూప దర్శనం చేసుకునే భాగ్యం లభించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగేందుకు ఆంజనేయ స్వామి సంపూర్ణ ఆశీస్సులు, మద్దతు ప్రజా ప్రభుత్వానికి అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ,వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆలయ అర్చకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఎంజేపీటీబీసీ కొత్తగూడెం బాలుర గురుకుల విద్యార్థుల సత్తా

జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో విజయభేరిప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) క్రీడా పోటీల్లో ఎంజేపీటీబీసీ కొత్తగూడెం బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయాలు సాధించారు.ఈ పోటీల్లో అండర్-14 వాలీబాల్ విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, అండర్-17 వాలీబాల్, ఖో-ఖో విభాగాల్లో ద్వితీయ స్థానాలను సాధించారు. ఈ విజయాలతో పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు.ఈ సందర్భంగా విజయం సాధించిన క్రీడాకారులను, వారికి అత్యుత్తమ శిక్షణ అందించిన పీఈటీ కోచ్ పి. సుధాకర్‌ను జిల్లా ఆర్సీఓ సీహెచ్. రాంబాబు, పాఠశాల ప్రిన్సిపాల్ కె. రాంసింగ్‌తో పాటు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె. రాంసింగ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ముందుకు సాగితే రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ మరిన్ని విజయాలు సాధించవచ్చని పేర్కొన్నారు.



ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంపై విస్తృత ప్రచారం చేపట్టిన కేఎల్ఆర్

ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ బీమా లక్ష్యం -- కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (ప్రజాగొంతుక మహేశ్వరం నవంబర్ 20:)

మహేశ్వరం: రాష్ట్రంలోని ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంపై మహేశ్వరం నియోజకవర్గంలో విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కె ఎల్ ఆర్) మహేశ్వరం కూరగాయల మార్కెట్‌ను సందర్శించి అక్కడి వ్యాపారులకు ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ఉద్దేశాలు, ప్రయోజనాలను వివరించారు. ప్రతి వ్యాపారిని కలిసి పథకం గురించి అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకం గురించి తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు పథకం ప్రాధాన్యతను వివరించారు. ప్రతి గ్రామంలోనూ, ప్రతి కుటుంబానికి ఈ పథకం వివరాలు చేరేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో విస్తృత ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు.కుటుంబంలో సంపాదించే వ్యక్తికి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా అండగా నిలవాలన్నదే ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ప్రధాన ఉద్దేశమని కేఎల్ఆర్ పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యక్ష ప్రజా గొంతుక
TGTEL/25/A1032

గణేష్ నగర్ డివిజన్ లో ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ప్రతినిధి, నవంబర్ 20 (ప్రజా గొంతుక) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 284వ డివిజన్ మాణిక్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పింకేష్ (ఐఏఎస్) , డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా భరోసా కల్పించడంతో పాటు, ప్రజలకు ఆర్థిక భద్రత అందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు. ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్, డీసీసీ సెక్రటరీ ఎం.డి. జాకీర్, డివిజన్ అధ్యక్షులు ఇరుగు రాధాకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకోడే శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.



చారిత్రక బైరాన్‌పల్లికి పర్యాటక హోదా దిశగా అడుగులు! వీరుల పోరాట చరిత్రకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం. గ్రామాన్ని సందర్శించిన భాషా సాంస్కృతిక సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్20::మద్దూరు(దూల్మిట్ట):: రజాకార్ల నిరంకుశ పాలనకు ఎదురొడ్డి వీరోచిత పోరాటం సాగించిన చారిత్రక గ్రామం బైరాన్‌పల్లికి పర్యాటక ప్రాంతంగా గుర్తింపు కల్పించే దిశగా కదలిక మొదలైంది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తి మేరకు గ్రామ చారిత్రక విశిష్టతను అధ్యయనం చేసేందుకు తెలంగాణ భాషా సాంస్కృతిక సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి శుక్రవారం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రజాకార్లను ఎదిరించేందుకు నిర్మించిన చారిత్రక బురుజు, అంగడి వీరన్న గుడి, పురాతన భైరవ దేవాలయాలను గ్రామ సర్పంచ్ బర్మా రాజు మల్లయ్యతో కలిసి పరిశీలించారు. గ్రామ చరిత్ర, నాటి పోరాట ఘట్టాలు, చారిత్రక కట్టడాల విశిష్టతను తెలుసుకున్నారు. గతంలో ఇదే అంశంపై హెరిటేజ్ సంచాలకులు అర్జున్‌రావు సైతం గ్రామాన్ని సందర్శించి అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బర్మా రాజు మల్లయ్య మాట్లాడుతూ, బైరాన్‌పల్లి గ్రామాన్ని ‘వీర బైరాన్‌పల్లి’గా ప్రకటించడంతో పాటు చారిత్రక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఇప్పటికే గ్రామాన్ని సందర్శించిన భాషా సాంస్కృతిక, హెరిటేజ్ సంచాలకులు సంయుక్తంగా అధ్యయన నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు వెల్లడించారు. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటే బైరాన్‌పల్లి వీరోచిత పోరాట చరిత్రకు తగిన గుర్తింపు లభించడంతో పాటు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. చరిత్రను కాపాడాలి, వీరుల త్యాగాలకు గుర్తింపు తేవాలి, ఇదే బైరాన్‌పల్లి ప్రజల ఆకాంక్ష!





సుస్మిత మృతికి కారకులైన వారందరినీ కఠినంగా శిక్షించాలి

18 పేజీల లేఖపై విచారణ జరపాలి మహబూబాబాద్ జిల్లా, ప్రజా గొంతుక సుస్మిత మరణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో నిందితులను శిక్షించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు.శుక్రవారం నడివాడలో సుస్మిత తల్లి సుకన్య,తండ్రి కుమారస్వామిలను కలిసి ఓదార్చారు. 18 పేజీల లేఖలోని అంశాలపై విచారణ జరపాలని కోరారు. ఎఫ్ఐఆర్ లోని 11 మందిలో 6 మందినే అరెస్టు చేశారని, సర్పంచ్ తో పాటు మరో నలుగురిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.48 గంటల్లో అరెస్టు చేయకపోతే డీజీపీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా,5 ఎకరాల భూమి, ఇందిరమ్మ ఇల్లు, తండ్రికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు.ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ స్పందించాలన్నారు.ఈ కార్యక్రమంలో దుడ్డేల రామ్మూర్తి, చీపిరి యాకయ్య, జిన్నా లచ్చయ్య, మందుల మహేందర్, మందుల యాకూబ్, శేషం ప్రశాంత్, చేపూరి గణేష్,పడిశాల కుమార్, ఎల్. బాలరాజు, పిట్టల ఉపేందర్, తప్పెట్ల యాకన్న, శ్రీరాముల సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మానుకోట వాసులకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు



మహబూబాబాద్ జిల్లా,ప్రజా గొంతుకతెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కమిటీలో మహబూబాబాద్ జిల్లాకు సముచిత స్థానం దక్కింది. హైదరాబాద్ లోని ఆర్యవైశ్య సంఘ భవనంలో జరిగిన సమావేశంలో,రాష్ట్ర నలుమూలల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మినారాయణ చేతుల మీదుగా నూతన కార్యవర్గ నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ కు చెందిన మాలె నాగేశ్వర రావు వర్తక వాణిజ్య రాష్ట్ర వైస్ చైర్మన్ గా,తల్లాడ విజయ్ కుమార్ రాష్ట్ర పొలిటికల్ వైస్ చైర్మన్ గా నియమితులయ్యారు.నాలుగు దశాబ్దాలుగా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ,పేదల చదువులకు తోడ్పాటునందిస్తున్న నాగేశ్వర రావు, ఆర్యవైశ్యులను రాజకీయంగా చైతన్యవంతం చేస్తున్న విజయ్ కుమార్ గారికి రాష్ట్ర స్థాయి పదవులు రావడం పట్ల పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. మానుకోట నుంచి ఒకేసారి ఇద్దరికి ఉన్నత పదవులు రావడం గర్వకారణమని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరి గౌరీశంకర్,జిల్లా అధ్యక్షులు తల్లాడి వెంకట్రామా రావు, ప్రధాన కార్యదర్శి వేమిశెట్టి కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం - కేఎల్ఆర్

సిరిగిరిపురం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవ వేడుకలలో పాల్గొన్న కెఎల్ఆర్ (ప్రజాగొంతుక మహేశ్వరం నవంబర్ 20:) పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లక్ష ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులైన నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కృషితో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నూతన గృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, లబ్ధిదారు కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో...గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా తుంగతుర్తి రవి

లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేతమేడిపల్లి మండలం । ప్రజాగొంతుక ప్రతినిధి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ పరిధిలోని విష్ణుపురి కాలనీకి చెందిన పర్సాపురం అరవింద్‌కు, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




ఇళ్ల స్థలాల కోసం ఇందిరాపార్క్ వద్ద జర్నలిస్టుల మహాధర్నా

ఉప్పల్‌ప్రజా గొంతుక ప్రతినిధిఇళ్లు, ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టులు ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నారు.

ఉద్యమకారుల గుర్తింపు పై

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలి

సంగిశెట్టి క్రిస్టఫర్ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వలిగొండ నవంబర్ 20 ప్రజా గొంతుక ప్రతినిధిరాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారు లను గుర్తించడంలో కాలయాపన జరుగుతున్నందున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంగిశెట్టి క్రిస్టఫర్ విజ్ఞప్తి చేశారు శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారు లను గుర్తించడానికి గుర్తింపు కమిటీ ఏర్పాటు చేసినప్పటికీ నేటి వరకు ఎలాంటి పురోగతి కనిపించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఉద్యమకారులను గుర్తించి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని క్రిస్టఫర్ డిమాండ్ చేశారు ఉద్యమకారులు రోజుకొకరు పిట్టలు రాలినట్టు రాలిపోతున్నారని వెంటనే డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగాప్రత్యేక వెబ్సైట్ ప్రారంభించి అర్హులైనటువంటి ఉద్యమకారులను గుర్తించాలని అన్నారు ఇప్పటికే ఝార్ఖండ్ ఉత్తర్ఖండ్ ఛత్తీస్గఢ్ రాష్ట్రాలలో ఆ రాష్ట్రాల కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారు లను గుర్తించి ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తుందని మరి మన ప్రభుత్వం గుర్తించడంలో ఎందుకు కాలయాపన చేస్తుందో అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుకొండాపురం శ్రీనివాస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ములుగు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు



ప్రత్యక్ష ప్రజా గొంతుక
TGTEL/25/A1032

సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పుల్లూరి రాజు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్20::మద్దూరు(దూల్మిట్ట)::తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా సిద్దిపేట జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పుల్లూరి రాజు ఘన స్వాగతం పలికారు. ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవం సందర్భంగా సిద్దిపేటలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు హాజరైన ముఖ్యమంత్రిని ఎలిప్యాడ్ ల్యాండింగ్ గ్రౌండ్ వద్ద పుల్లూరి రాజు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా పుల్లూరి రాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రజాపాలన కొత్త దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కేవలం ఒక సంక్షేమ పథకం మాత్రమే కాదని, కుటుంబానికి పెద్దదిక్కుగా నిలిచే వ్యక్తిని కోల్పోయిన సమయంలో ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా అండగా నిలిచే గొప్ప మానవీయ కార్యక్రమమని కొనియాడారు. పేద కుటుంబాల భవిష్యత్తుకు భద్రత కల్పించాలనే ఆలోచనతో ఇలాంటి బృహత్తర పథకాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. సంక్షేమం అంటే కేవలం హామీలు ఇవ్వడం కాదు, ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడం. ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పేదల కళ్లలో ఆనందం, ప్రతి కుటుంబంలో భద్రతా భావం కల్పించడమే ఇందిరమ్మ ప్రభుత్వ అసలైన లక్ష్యం. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న ఈ ప్రభుత్వానికి కాంగ్రెస్ కార్యకర్తలుగా మా సంపూర్ణ మద్దతు ఉంటుంది అని పుల్లూరి రాజు స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా ముఖ్యమంత్రి చేపడుతున్న కార్యక్రమాలు తెలంగాణలో ప్రజాపాలనకు బలమైన పునాది వేస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



చిన్న ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ సన్నిధిలో మహా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని చిన్న ఇంద్రకీలాద్రిగా ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద కార్తీక మాస ఏకాదశి శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకుని మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.కార్తీక మాసంలో ఏకాదశి పర్వదినానికి ఎంతో విశిష్టత ఉండటంతో అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక భక్తి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదాన్ని ప్రేమాభిమానాలతో వడ్డించారు.అన్నదానం మహాదానమనే భావనతో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులలో ఆధ్యాత్మిక భావనతో పాటు సేవా స్ఫూర్తిని చాటిచెప్పింది.ఆకలితో వచ్చిన వారికి అన్నం పెట్టడం,భక్తులకు అన్నప్రసాదం అందించడం ఎంతో పుణ్యకార్యమని పలువురు పేర్కొన్నారు.చిన్న ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని భక్తులు ఆకాంక్షించారు.కార్తీక మాస పర్వదినం సందర్భంగా అమ్మవారి సన్నిధిలో జరిగిన మహా అన్నదాన కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది.



నల్లమల్లను విద్యా హబ్‌గా తీర్చిదిద్దాలి!

అచ్చంపేటలో ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేయాలివిద్య, వైద్యం, సాగునీరు, ఉపాధి రంగాల్లో దశాబ్దాల నిర్లక్ష్యానికి చరమగీతం పాడాలిఈ నెల 26న మద్దిమడుగులో సీఎం పర్యటన సందర్భంగా స్పష్టమైన ప్రకటన చేయాలిడిమాండ్లు నెరవేర్చకపోతే సీఎం పర్యటనను అడ్డుకుంటాంఎమ్మార్పీఎస్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి బుక్కపురం మహేష్ మాదిగప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

నల్లమల్ల ప్రాంత అభివృద్ధిపై ప్రభుత్వాలు చూపుతున్న నిర్లక్ష్యానికి ఇకనైనా చరమగీతం పాడాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి బుక్కపురం మహేష్ మాదిగ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో ఒకటిగా ఉన్న నల్లమల్ల ప్రాంతానికి దశాబ్దాలు గడుస్తున్నా అభివృద్ధి ఫలాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలన నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వరకు అచ్చంపేట నియోజకవర్గం విద్య, వైద్యం, ఉపాధి, సాగునీటి రంగాల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నల్లమల్ల ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు.అచ్చంపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏదీ?అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో కనీసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూడా లేకపోవడం ఈ ప్రాంత ప్రజల దురదృష్టకరమని మహేష్ మాదిగ అన్నారు. ఉన్నత విద్య అభ్యసించాలంటే పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు ఇతర పట్టణాలు, ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రయాణ ఖర్చులు, కళాశాల ఫీజులు, వసతి ఖర్చులు భరించలేక ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొందరు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువులను మధ్యలోనే నిలిపివేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్నత విద్యా అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అచ్చంపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు పాలిటెక్నిక్, నర్సింగ్ కళాశాలలను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐటీఐ, నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు సాంకేతిక విద్య, వృత్తి విద్య అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులకు వసతి సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



భవన సుధాకర్ జన్మదిన సందర్భంగా శివయ్యకు పాలాభిషేకం

(ప్రజాగొంతుక మహేశ్వరం నవంబర్ 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ జిహెచ్ఎంసి మాజీ కౌన్సిలర్ జాపాల భవన సుధాకర్ జన్మదిన సందర్భంగా మహేశ్వరం శివగంగ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది.. మాజీ కౌన్సిలర్ జపాల భవన సుధాకర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో.. మహేశ్వరం మండల కుమ్మర సంఘం అధ్యక్షులు మాడుగుల కృష్ణ , రాజు ,శ్రీను, కుమార్ ,శ్రీశైలం, బాలరాజ్ ,రవి, కాసుల సురేష్ సిరిగిరిపురం మాజీ సర్పంచ్ , నరేష్, శంకర్, శివ తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.



హాలియాలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం.....

అర్హులైన లబ్ధిదారులకు బాండ్ పేపర్లు పంపిణీ చేసిన చైర్మన్ చింతల చంద్రారెడ్డి.....ప్రజా గొంతుక న్యూస్ హాలియా;నవంబర్:20 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని శుక్రవారం హాలియా మున్సిపాలిటీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, పథకానికి అర్హత పొందిన లబ్ధిదారులకు జీవిత బీమాకు సంబంధించిన బాండ్ పేపర్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరేదైనా ఆపద సంభవించినప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాలులబ్ధిదారులకు సౌకర్యంగా ఉండేందుకు హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు.- 1, 2, 9వ వార్డులు: గ్రంథాలయం- 3, 4, 5వ వార్డులు: హాలియాలోని రైతు వేదిక- 6, 7, 8వ వార్డులు: వి.బి. నగర్‌లోని బహదూర్‌షా ఆసుపత్రి సమీపంలో- 10, 11, 12వ వార్డులు: అనుముల ప్రాథమిక పాఠశాలప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందించేందుకు మున్సిపాలిటీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు, బొంగరాల యేసు రాజు, దీపావత్ ప్రసాద్ నాయక్, కౌన్సిలర్ల సలహాదారులు చిట్టిపోలు కరుణాసాగర్, నకిరేకంటి సైదులు, పిల్లి ఆంజనేయులు, కోఆప్షన్ సభ్యులు ఎం.డి. రషీద్, అడ్వకేట్ కొమ్మనబోయిన శేఖర్, మున్సిపల్ వార్డు అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



మర్రిముచ్చాల గ్రామంలో ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభం

ప్రజా గొంతుక ; (రిపోర్టర్ బండ బాలకృష్ణ)కొమురవెల్లి;(నవంబర్ 20) కొమురవెల్లి ; మండలం మర్రిముచ్చాల గ్రామ పంచాయతీ కార్యాలయంలోశుక్రవారం రోజున ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జంగని రవి మాట్లాడుతూ అర్హులైన గ్రామ ప్రజలందరూ బీమా పథకంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మరియు ఎంపీడీవో శ్రీనివాస్ వర్మ , గ్రామ పంచాయతీ కార్యదర్శి విక్రమ్ , గ్రామస్తులు పాల్గొన్నారు.





రాష్ట్రస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక

ప్రజా గొంతుక న్యూస్; (బండ బాలకృష్ణ) చేర్యాల,నవంబర్ 20 :
షూటింగ్ బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయి టీముకు చేర్యాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పోలోజు నరసింహ చారి తెలిపారు. శుక్రవారం ముస్తాల లోని మోడల్ స్కూల్లో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు వేచరేణి కృష్ణ, , హర్షిత్, ఎల్. అక్షిత్, ఫిజికల్ డైరెక్టర్ సురేష్ లను శుక్రవారం కళాశాలలో ప్రిన్సిపల్ , సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటాద్రి,జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ల తో పాటు అధ్యాపకులు అభినందించారు.



మున్సిపల్ కార్మికులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.....

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు....(ప్రజా గొంతుక న్యూస్ హాలియా)
నవంబర్ :20 నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహిస్తూ రమణమ్మపై అకారణంగా దాడి చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు డిమాండ్ చేశారు. హాలియాలో మున్సిపల్ కార్మికులు మరియు బజార్ హమాలీ, ఇతర రంగాల కార్మికులతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణాలలో పారిశుధ్యంగా పనిచేస్తూ పట్టణాన్ని మల్లెపువ్వుగా తీర్చిదిద్దినటువంటి మున్సిపల్ కార్మికులపై అకారణంగా దాడి చేసుకోవడం, వారిని కొట్టడం చానా దుర్మార్గమైనటువంటి చర్య అని, ఇలాంటి చర్యకు పాల్పడిన వారిని ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టి కఠినంగా శిక్షించాలన్నారు.అదేవిధంగా మున్సిపల్ కార్మికులపై ఎవరు దాడి చేసినా, ఎవరు రాజకీయ వేధింపులు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం కోసం ఒక చట్టాన్ని తయారు చేయాలని ఈ సందర్భంగా వాళ్ళు డిమాండ్ చేశారు. కార్మికుల ఐక్యతకు ఎక్కడ భంగం కలిగినా సిఐటియు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తుదని, ఆ దాడిని ప్రజాస్వామికవాదులు, ప్రజలు పెద్ద ఎత్తున ఖండించి దాడి చేసిన వారిని శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నెపాక శ్రీను, ఐఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షులు అన్వర్, బజార్ హమాలీ యూనియన్ అధ్యక్షులు కేశాని యాదయ్య, దంతాల యాదయ్య, సైదమ్మ, లింగయ్య, శంకర్, ఆ రేబెల్లి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రేబెల్లి వెంకటేశ్వర్లు, ఎస్కే సయ్యద్ హుస్సేన్, కాట్నం వెంకటయ్య తదితరులు ఉన్నారు.



చందనోత్సవం సందర్భంగా కొండగట్టు శ్రీ ఆంజనేయ

స్వామివారికి భద్రాచలం దేవస్థానం తరఫున పట్టువస్త్రాల సమర్పణ


ప్రజా గొంతుక :మల్యాల :ప్రతినిధి శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం, కొండగట్టునందు నిర్వహిస్తున్న చందనోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానం తరఫున శ్రీ ఆంజనేయ స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించడం జరిగిందిఈ సందర్భంగా భద్రాచలం దేవస్థానం నుంచి తీసుకువచ్చిన పట్టువస్త్రాలకు కొండగట్టు దేవస్థాన అధికారులు, ప్రధాన అర్చకులు ఘనంగా స్వాగతం పలికి, సంప్రదాయబద్ధంగా ఎదుర్కొని స్వామివారి సన్నిధికి తీసుకువచ్చి సమర్పించారు.



మునుగోడు ఆత్మగౌరవాని పెంచిందే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి..

ఎన్నమనేని రవీంద్రరావు, రాందాస్ శ్రీనివాస్!

ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లేష్ మర్రిగూడ, మునుగోడు:
దేశస్థాయిలో మునుగోడు ఆత్మగౌరవాని పెంచిన వ్యక్తి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నమనేని రవీంద్రరావు, మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షులు పున్న కైలాస నేత జిల్లా కాంగ్రెస్ పార్టీని బలోపేతనం చేయవలసిన బాధ్యత డిసిసి అధ్యక్షుడిపై ఉందని అలాంటి బాధ్యతయుతమైన పదవిలో ఉన్నవారు సొంత పార్టీ నాయకులపై వ్యక్తిగత విమర్శలు, చేయడం తన స్థాయి మరిచి మాట్లాడుతున్నాడని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పై చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నామని వారు మండిపడ్డారు. ముఖ్యమంత్రి కోసమే మాట్లాడడానికి నిన్ను నల్గొండ డిసిసి అధ్యక్షుడిగా పెట్టారా లేక పార్టీ బలోపేతం చేయడానికి పెట్టారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో మంది కార్యకర్తలు నాయకులు ప్రయత్నాలు చేశారని దాంట్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా ఒక్కరిని గుర్తు చేశారు. మంత్రి పదవులు, కాంట్రాక్టుల కోసం కాకుండా మునుగోడు నియోజకవర్గ ప్రజల కోసం న్యాయం జరగాలని ఉద్దేశంతోనే ఆయన తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ప్రతిక్షణం ప్రజల కోసం ప్రతి అడుగు అభివృద్ధి కోసం పరితపించే వ్యక్తి ఎమ్మెల్యే కోమటిరెడ్డిరాజగోపాల్ రెడ్డి అని తెలిపారు. ఒక అంశం గురించి మాట్లాడేటప్పుడు నిజాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదని రాజగోపాల్ రెడ్డిని బదనాం చేయడానికి ఎవరో రాసిచ్చిన (స్క్రిప్టును)చదివినట్లుగా డిసిసి తీరు ఉందని ఎన్నమనేని రవీంద్రరావు, రాందాస్ శ్రీనివాస్ విమర్శించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి పై ఆవాకులకు, చవాకులు పేల్చితే ఊరుకునే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి మర్రిగూడ మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీచైర్మన్, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, పాలకవర్గ సభ్యులు ప్రతి ఒక్కరూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, జమ్ముల వెంకటేష్ గౌడ్, రావుల రాములు, సి. యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసేవకు మల్యాల వాసి కల్లెపెల్లి విజయసాగర్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం..

ప్రజా గొంతుక కాల్వ శ్రీరాంపూర్, (నవంబర్ 20) సమాజ సేవనే లక్ష్యంగా చేసుకొని నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, నిరుపేదలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్న కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామానికి చెందిన కల్లెపెల్లి విజయసాగర్‌కు అరుదైన అంతర్జాతీయ పురస్కారం వరించింది. ఆయన చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలను పరిగణనలోకి తీసుకున్న జర్మనీకి చెందిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది.మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న విజయసాగర్, గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. ఈ క్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారానికి తనవంతు ప్రయత్నం చేశారు. ఆలయ ఫౌండేషన్ ద్వారా పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి సామాజిక సేవలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు.ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులతో వైద్య సేవలు పొందలేని పేదలకు ఉచితంగా గుండె సంబంధిత పరీక్షలు, ఈసీజీ, రక్త పరీక్షలు నిర్వహించడం, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, నేత్రదానంపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. అంతేకాకుండా అవసరమైన వారికి కృత్రిమ కాళ్ల తొడుగులు అందించడం, ఉచితంగా మందులు పంపిణీ చేయడం ద్వారా పలువురికి సహాయాన్ని అందించారు.ఆయన అందించిన సామాజిక సేవలనుగుర్తిస్తూహైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శ్రీ ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సన్మాన కార్యక్రమంలో ఈ గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ అబ్రహం పాల్, డాక్టర్ బెన్ స్టోర్క్, డాక్టర్ లియోన్, డాక్టర్ ఎమిలే, డాక్టర్ ఎలిజబెత్ చేతుల మీదుగా విజయసాగర్ పురస్కారాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అంతర్జాతీయ స్థాయిలో గౌరవించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ పురస్కారం వ్యక్తిగత గుర్తింపుగా మాత్రమే కాకుండా, సమాజం పట్ల తనకున్న బాధ్యతను మరింత పెంచిందన్నారు. రానున్న రోజుల్లో కూడా పేదలు, నిరుపేదలు, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని వెల్లడించారు. తన ప్రయాణంలో తోడ్పడిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ వేడుకకు ఎం. దైవాజ్ఞ శర్మ, సినీ నటుడు దొరైస్వామి, వేములవాడ రాజకుమార్, టీవీ వ్యాఖ్యాత శిల్పిక, మహిళా సేవా సమితి అధ్యక్షురాలు జ్యోతి, మానవ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు, భాజపా రాష్ట్ర కార్యదర్శి రామచంద్రన్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరై విజయసాగర్‌ను అభినందించారు.



ముల్కనూరు సహకార సంఘానికి జాతీయ పురస్కారం

భీమదేవరపల్లి/ప్రజాగొంతుక న్యూస్/నవంబర్20:
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ సహకార పరపతి సంఘానికి జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. ఇండియన్ కోఆపరేటివ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియన్ కోఆపరేటివ్ సమ్మిట్ అండ్ ఎక్సలెన్స్ అవార్డ్స్‌లో రైతులకు విశిష్ట సేవలందిస్తున్నందుకు ఈ అవార్డుకు సంఘం ఎంపికైంది. దేశవ్యాప్తంగా సహకార రంగంలో ఉత్తమ సేవలందిస్తున్న సంస్థలకు అందించే ఈ పురస్కారానికి ప్రాథమిక వ్యవసాయ పరపతి, మార్కెటింగ్ సహకార సంఘాల విభాగంలో ముల్కనూర్ సంఘం ఒక్కటే ఎంపిక కావడం విశేషం. గత 70 ఏళ్లుగా నాలుగు తరాల రైతులతో అనుబంధాన్ని కొనసాగిస్తూ, రుణాలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ మార్కెటింగ్ తదితర సేవలను ఒకే వేదిక ద్వారా అందిస్తున్నందుకు ఈ గుర్తింపు లభించింది. ఈ అవార్డును సంఘం అధ్యక్షుడు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో ఇండియన్ కోఆపరేటివ్ ఎడిటర్ అజయ్ ఝా, నాఫ్‌కబ్ చైర్మన్ లక్ష్మీదాస్, సహకార ఎన్నికల అథారిటీ చైర్‌పర్సన్ డి.కె. సింగ్, ఇఫ్కో మాజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ యు.ఎస్. అవస్థి, ఆర్‌బీఐ, నాబార్డ్ మాజీ డైరెక్టర్ సతీష్ మరాఠే తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు అల్లిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు నిరంతర సేవలందిస్తున్న ముల్కనూర్ సహకార పరపతి సంఘం సేవలను జాతీయ స్థాయిలో గుర్తించడం సంతోషకరమన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా సేవలను మరింత మెరుగుపరుస్తూ, సభ్యుల లావాదేవీలను సులభతరం చేసేందుకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. గత ఏడు దశాబ్దాలుగా రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సేవలందిస్తున్న ముల్కనూర్ సహకార పరపతి సంఘానికి ఈ జాతీయ పురస్కారం మరో మైలురాయిగా నిలిచింది. సంఘం నాయకత్వం, ఉద్యోగుల అంకితభావానికి, రైతుల విశ్వాసానికి ఈ అవార్డు గుర్తింపుగా నిలుస్తోంది.



ప్రత్యక్ష ప్రజా గొంతుక
TGTEL/25/A1032

లెంకలపల్లిలో లబ్ధిదారులకు చేయూత పింఛన్లను
పంపిణీ చేసిన సర్పంచ్ అయితగోని పద్మ వెంకటయ్య!!??

ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లేష్ మర్రిగూడ: మునుగోడు



శాసనసభ్యులు గౌరవ శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆదేశ అనుసారంతో లబ్ధిదారులకు శుక్రవారం లెంకలపల్లి గ్రామానికి చెందిన 67మందికిమంజూరైనటువంటిలబ్ధిదారులకు చేయూత పింఛన్లను గ్రామ సర్పంచ్ అయితగోని పద్మ వెంకటయ్య, పంపించేశారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, పేదలు , వృద్ధులు, దివ్యాంగులు ఒంటరి మహిళలు, వితంతువులు, కల్లుగీతా కార్మికులకు, చేనేత కార్మికులకు ప్రభుత్వ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నుండి వచ్చినటువంటి అందజేస్తామని వారు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి గారు సిద్దిపేటలో భారీ బహిరంగ సభలో తెలంగాణలోప్రతి కుటుంబానికి రూ.5లక్షల జీవిత బీమా భరోసా,ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేతరి శంకర్, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఖాదీ గ్రామీణ పరిశ్రమలను ప్రజలు ఉపయోగించుకోవాలి...

– కె వి ఐ సి కోఆర్డినేటర్ సంజీవరావు “మంథని ప్రజా గొంతుక” ఖాదీ పరిశ్రమల గ్రామీణ పరిశ్రమల ద్వారా సూక్ష్మ, లఘు, మధ్యతర పరిశ్రమల ఏర్పాటుకు గ్రామీణ ప్రాంత యువతీ, యువకులు ముందుకు వస్తే వారికి సబ్సిడీతోపాటు రుణ సౌకర్యాలను ఇచ్చి స్వయం ఉపాధికి కృషి చేయడం జరుగుతుందని కె వి ఐ సి కోఆర్డినేటర్ సంజీవరావు అన్నారు. పెద్దపల్లి జిల్లా స్థాయి లో మంథని మండలం సూరయ్యపల్లి లో కుమ్మర వృత్తిపై కె.వి.ఐ.సి ఆధ్వర్యంలో గత పది రోజుల క్రితం ఏర్పాటుచేసిన శిక్షణ శిబిరం శుక్రవారం జరిగిన ముగింపు సమావేశానికి కె వి ఐ సి కోఆర్డినేటర్ సంజీవరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాదీ గ్రామీణ పరిశ్రమల ద్వారా వివిధ వృత్తుల కు సబ్సిడీతో రుణ సౌకర్యాలను ఇచ్చి స్వయం ఉపాధికి కృషి చేయడం జరుగుతుందని ఈ అవకాశాల్ని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. కుమ్మర కులవృత్తి పై పది రోజులపాటు శిక్షణ పొందిన యువతి యువకులు మంచి నైపుణ్యంతో కుల వృత్తి తో చేసే మట్టి పాత్రలను వినియోగించుకొని వివిధ వ్యాధుల నుండి కాపాడుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ అల్యూమినియం పాత్రలతో పలు వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నందున మట్టి పాత్రలను ఉపయోగించి వ్యాధుల నివారణకు ప్రజలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు టి.కె. శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆషాడపు లింగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కటికనపల్లి రవీందర్, సూరయ్యపల్లి గ్రామ సర్పంచ్ ఆర్ల నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రేణుక, కుమ్మర కులవృత్తి శిక్షణ దారుడు రాతిపల్లి నాగేష్, రేపాక శంకర్ ,కల్వచర్ల రాజేందర్, రేపాక రాములు , వెంకటేష్, మల్లయ్య, ఇందారపు రాజు ,రవళి, కనకతార , శ్యామల, రాధ, తదితరులు పాల్గొన్నారు.





సీఎం రిలీఫ్ ఫండ్ పేదవారికి వరం కెఎల్ఆర్

(ప్రజా గొంతుక మహేశ్వరం నవంబర్ 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన.. అయిల్లా కంశాల్య కీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని తన కుమారుడు.. ఆయిలా కుమార్ కీ మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో.. పెద్దపులి నాగారం గ్రామ శాఖ ఉపాధ్యక్షులు అన్వర్ ఖాన్, మహేశ్వరం ఎన్ఎస్ యుఐ షాకీర్ ఖాన్, మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిక్కిరి శ్రీకాంత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏశమోని కుమార్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

తెలంగాణ రాష్ట్రాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

ఎం సిపిఐ (యు, రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 20)సూర్యాపేట: తెలంగాణ రాష్ట్రాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి పేద ప్రజలకు గుదిబండగా తయారైన నిత్యవసర వస్తువుల ధరలను అరికట్టాలని ఎం సిపిఐ (యు, రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జయ భాస్కర్ బ్యాంక్వెట్ హాల్లో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వరీకుప్పల వెంకన్న అధ్యక్షతన ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గాదగోని రవి మాట్లాడుతూ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు, సాగునీటి కొరత, పంటల దిగుబడి తగ్గడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వ్యవసాయంపై ఆధారపడిన రైతులు, వ్యవసాయ కూలీలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు ప్రభావిత ప్రాంతాల్లో రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం, పశుగ్రాసం, తాగునీరు, ఉపాధి హామీ పనులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో సామాన్య ప్రజలు, కార్మికులు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. ధరల పెరుగుదలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని, నిత్యావసర వస్తువులను అందుబాటు ధరల్లో ప్రజలకు సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తులని, వాటిని ప్రజా అవసరాలకు, భవిష్యత్ తరాల ప్రయోజనాలకు వినియోగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను వేలం వేయడం, అమ్మకాలకు పెట్టడం ద్వారా ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులు, కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను తక్షణమే నిలిపివేయాలని అన్నారు. ప్రభుత్వ భూముల అమ్మకాల నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని, వాటిని పేదలకు ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు ప్రజల ఆస్తులను అమ్మడం, సామాన్యులపై ధరల భారాన్ని మోపడం సరైన విధానం కాదని అన్నారు. రైతులు, కార్మికులు, పేదలు, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజానుకూల విధానాలను అమలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులతో పాటు ప్రజా సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఉపేందర్ రెడ్డి,మోర్తాల చందర్రావు,పానుగంటి నర్సయ్య,మట్టయ్య సాంబయ్య,పెద్దారపు రమేష్,నజీర్,సుకన్య, సైదమ్మ,బాబు,కన్నా వెంకన్న,కుమారస్వామి,హంసారెడ్డి,అరుణ్ కుమార్, తాటికొండ రవి,మాదం తిరుపతిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



గల్లీ నుంచి గ్రామం వరకు బీజేపీని బలోపేతం చేస్తాం

మహబూబాబాద్ జిల్లా,ప్రజా గొంతుక మహబూబాబాద్ జిల్లాలో భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంఘటన సహాయ మంత్రి దశరథ్ పరశురాం పార్టీ బలోపేతంపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గల్లీ,ప్రతి తండా,ప్రతి గ్రామంలోకి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయాలని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా,జిల్లా జనరల్ సెక్రటరీ గడ్డం అశోక్ కుమార్ బాధ్యతలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లా మోర్చాల అధ్యక్షులు,జనరల్ సెక్రటరీలు,మండల అధ్యక్షులు,మండల జనరల్ సెక్రటరీలు, జిల్లా ముఖ్య నాయకులు,రాష్ట్ర నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యతపైఅవగాహనకల్పించాలి


నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజా గొంతుక న్యూస్ నవంబర్:20నల్గొండలో వీఖీ×చీ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమంనల్గొండ: గ్రామీణ ప్రాంత ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించి, సూక్ష్మ ఆర్థిక సేవలపై అవగాహన కల్పించేందుకు మైక్రోఫైనాన్స్ ఇండస్ట్రీ నెట్‌వర్క్ (వీఖీ×చీ) ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ జిల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (=దీ×) గుర్తింపు పొందిన స్వీయ నియంత్రణ సంస్థ అయిన వీఖీ×చీ, మైక్రోఫైనాన్స్ అవగాహన కార్యక్రమం (వీఖీఏ్రూ)లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.గ్రామీణ ప్రాంతాలు, ఆర్థిక సేవలు పూర్తిస్థాయిలో అందని వర్గాలకు ఆర్థిక సేవలపై అవగాహన కల్పించడం, బాధ్యతాయుతమైన రుణ వినియోగాన్ని ప్రోత్సహించడం, ఖాతాదారుల హక్కులు, ఆర్థిక భద్రతపై చైతన్యం తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా నల్గొండ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (గ్రాణవీ) టి. శ్రామిక్, వీఖీ×చీ వైస్ ప్రెసిడెంట్ పి.ఎం. కమలేష్ మాట్లాడుతూ.. వీఖీ×చీ సభ్య సంస్థలన్నీ =దీ× నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. రుణగ్రహీతలు తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవడంతో పాటు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని సూచించారు. =దీ× నియంత్రణలో ఉన్న గుర్తింపు పొందిన సంస్థల నుంచే రుణాలు తీసుకోవాలని, అధిక వడ్డీలు వసూలు చేసే అనధికారిక రుణదాతలను ఆశ్రయించవద్దని సూచించారు.అదేవిధంగా రుణమాఫీ జరుగుతుందంటూ వచ్చే తప్పుడు ప్రచారాలు, పదంతులను నమ్మి రుణ వాయిదాల చెల్లింపులను నిలిపివేయవద్దని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆర్థిక లావాదేవీల సమయంలో జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్‌చార్జ్ రియాజ్, వీఖీ×చీ ప్రతినిధి కమలేష్, గాడు ప్రతినిధి ఆనంద్ తదితరులు పాల్గొని ఆర్థిక అక్షరాస్యత, రుణాల వినియోగం, సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు.





మహేశ్వరం మండల్ఎస్సీడిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గా బొల్లెపాక జంగయ్య

(ప్రజాగొంతుక మహేశ్వరం నవంబర్ 20:) రంగారెడ్డి జిల్లా పరిధిలో తుక్కుగూడలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ శాసన సభ్యులు శ్రీ కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి(కె ఎల్ ఆర్) మరియు రంగారెడ్డి జిల్లా ఎస్సి డిపార్ట్మెంట్ అధ్యక్షుడు శ్రీ క్యారగారి శ్రీధర్ చేతుల మీదుగా మహేశ్వరం మండల ఎస్సి డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గా బొల్లెపాక జంగయ్య అను నేను నియామకం పత్రం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎల్మెటి అమరేందర్ రెడ్డి ,కందుకూరు మండలం అధ్యక్షుడు రానా ప్రతాప్ రెడ్డి ,ఓం ప్రకాష్ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ, జి రామచందర్ రంగారెడ్డి జిల్లా ఉప అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా ఉప అధ్యక్షుడు వత్తుల నారాయణ , మహేశ్వరం నియోజకవర్గం ఉప అధ్యక్షుడు మైత్రి ఆనంద్, ఐఎన్టియుసి మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు నడికూడ శివ,సీనియర్ నాయకులు బి జంగయ్య, ఆవుల యాదయ్య,మహేశ్వరం మండలం ఎస్సి డిపార్ట్మెంట్ అధ్యక్షుడు కప్పల రాజు, మహేశ్వరం మండలం క్రిస్టియన్ మైనారిటీ కో ఆర్డినేటర్ స్వామి, మహేశ్వరం మండలం ఎస్సి డిపార్ట్మెంట్ ఉప అధ్యక్షుడు బాట రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ కుటుంబ బీమాతో పేద కుటుంబాలకు భరోసా

భీమదేవరపల్లి: మండలంలోని వంగర గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణను సర్పంచ్ గజ్జెల సృజన రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కుటుంబ పెద్ద అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా అందజేస్తారని తెలిపారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు ఉన్నవారు ఈ పథకానికి అర్హులని తెలిపారు. ఈ పథకానికి సంబంధించిన ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని, లబ్ధిదారులు ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. నవంబర్ 19 నుంచి ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ డిసెంబర్ 18 వరకు కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్‌తో పాటు అవసరమైన వివరాలను తీసుకుని గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రతి అర్హ కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వల్లాల రమేష్, వార్డు సభ్యులు శ్రీరామోజు మొండయ్య, రమేష్, కాలువ అంజలి, బత్తిని అశోక్, గ్రామ కార్యదర్శి వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా.. ఇందిరమ్మ కుటుంబ
జీవిత బీమా పథకం ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన 'ప్రతి ఇంటికి ఒక భరోసా.ప్రతి కుటుంబానికి ఆర్థిక రక్షణ' అనే లక్ష్యంతో కూడిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రారంభించారు.కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరేదైనా ఆపద సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా ఆదుకోవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. జీవిత బీమా ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత, భరోసా కల్పించాలనే గొప్ప సంకల్పంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయడానికి ముందుకు వచ్చిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడం,ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని అన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజల్లో ఈ పథకంపై విస్తృత అవగాహన కల్పించి, అర్హులైన వారందరికీ వివరాలు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, డీఆర్‌డీఏ విద్యాచందన, జెడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీపీవో బొప్పన అనూష,గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, వార్డు సభ్యులు బొంబోతుల రాజీవ్,బొంత రమణ, బండారు శరత్‌బాబు,అబ్బినేని వినీలారాణి, కావూరి గోపి,నర్రా వాణి,నిట్ట రాజు,కారం దుర్గారావు, ఇలమల అశోక్,సున్నం భూలక్ష్మి,సున్నం ఈశ్వరమ్మ,జగ్గా కుమారి,ఇర్పా అనసూయ తదితరులు పాల్గొన్నారు.



భరోసా: శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్

శంకర్‌పల్లి: నవంబర్ 20: (ప్రజా గొంతుక): ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత ఇందిరమ్మ బీమా భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని చైర్మన్ ప్రవీణ్ ప్రారంభించారు.



అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి అనుకోని కారణాలతో మరణించినప్పుడు, ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బొల్లారం వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గోపాలరెడ్డి, వైస్ చైర్మన్ శ్వేత పాండురంగారెడ్డి, కమిషనర్ యోగేష్, కౌన్సిలర్లు సంధ్యారాణి అశోక్ కుమార్, గణేష్, అశోక్, ప్రశాంత్, సమీ, కో ఆప్షన్ సభ్యులు మొయిన్, సొసైటీ డైరెక్టర్ మల్లికార్జున్, నాయకులు పూర్ణ, శ్రీనివాస్, భరత్, మధు, శ్రీకాంత్, చిన్న మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కాలువ ఆక్రమణపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

మూడో వార్డు కౌన్సిలర్ కొరివి రజిత వినతిమహబూబాబాద్ జిల్లా, ప్రజా గొంతుకమహబూబాబాద్ మున్సిపాలిటీ జమాండ్లపల్లి గ్రామంలో మున్నేరు వాగు బ్రిడ్జికి ఆనుకొని,జాతీయ రహదారి పక్కన పొలాలకు వెళ్లే ఇరిగేషన్ కాలువ ఆక్రమణకు గురవుతోందని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని 3వ వార్డు కౌన్సిలర్ కొరివి రజిత కోరారు.ఈ మేరకు నవంబర్ 18న జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కు లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, మున్సిపల్ అనుమతులు లేకుండా సుమారు 14 ఎకరాల వ్యవసాయ భూమిలో ప్లాట్లుగా చేస్తున్నట్లు ఆరోపించారు. కాలువ ఆక్రమణ వల్ల వంట పొలాలకు నీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఫిర్యాదులో తెలిపారు.రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి, నిబంధనల ఉల్లంఘన ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వినతిపత్రం కాపీని జిల్లా కలెక్టర్ కి కూడా పంపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొరివి రజిత మాట్లాడుతూ,తాను ఎవరిపైనా వ్యక్తిగత ఆరోపణలు చేయడం లేదని, ప్రభుత్వ ఆస్తిని కాపాడటమే తన ఉద్దేశమని, అధికారులు విచారణ జరిపి వాస్తవాలను తేల్చాలని కోరారు.



మేఘన పెళ్లికూతురువేడుకకుహాజరై ఆశీర్వదించిన ఝాన్సీ రాజేందర్‌రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మచ్చ శ్రావణ్ ?రాయపర్తి నవంబర్ 20



రాయపర్తి మండలం కొలనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణమాచార్యులు కుమార్తె మేఘన పెళ్లికూతురు వేడుక కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా జరిగింది ఈ వేడుకకు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వధువు మేఘనను ఆప్యాయంగా ఆశీర్వదించారు వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తు అంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారుఅనంతరం కృష్ణమాచార్యులు కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించి విందులో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ తోనే ప్రజా సంక్షేమం సాధ్యం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 20:మెదక్ జిల్లా.శివంపేట మండలం,చిన్న గొట్టిముకుల గ్రామానికి చెందిన చెన్నాపురం మల్లేష్ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరై ప్రారంభించిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పెద్దపట్లూరి మాధవ రెడ్డి, పులిమామిడి నవీన్ గుప్తా,వారాల గణేష్,ఎతేషాం,బల్కంపేట వీరస్వామి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



గుర్రం వారి ప్రథానవేడుకలోపాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు.

ప్రజా గొంతుక ప్రతినిధి నవంబర్: 20.అశ్వాపురం మండలం పరిధిలోనిచింత్రియాల కాలనీ గుర్రం నాగమణి మరియు శ్రీనివాసరావు(లేటు) కుమార్తె ప్రథాన వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు అశ్వాపురం మండల కాంగ్రెస్ నాయకులు హాజరై కాబోయే వధువును ఆశీర్వదించి, ఆమె వైవాహిక జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నిండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, వేములపల్లి రమేష్ బాబు, మాజీ జడ్పీకో ఆప్షన్ సభ్యులు ఎండి. షర్ఫుద్దీన్, మల్లెలమడుగు సర్పంచ్ మచ్చా నరసింహ రావు, రావులపల్లి నరసింహారావు , వల్లేపోగు బాబు, గుర్రం తిరుపతి రావు, రావులపల్లి చిన్న నరసింహారావు, రావుల పల్లి వెంకటనర్సయ్య, దారా రాము తదితరులు పాల్గొన్నారు.



శివస్వాములకు అన్నప్రసాదాలు

అందజేసిన ఎరుకల సంధ్యా రాందాస్ గౌడ్

చౌటుప్పల్:(ప్రజా గొంతుక) చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ మోక్ష లింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా శివమాల స్వీకరించిన శివస్వాములకు ఎరుకల సంధ్య రాందాస్ గౌడ్ దంపతులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో చేపట్టిన ఈ కార్యక్రమంలో శివస్వాములకు అన్నప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా ఎరుకల సంధ్య రాందాస్ గౌడ్ మాట్లాడుతూ.. శివమాల ధరించి భక్తితో దీక్ష చేపట్టిన శివస్వాములకు అన్నదానం చేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆ పరమశివుడే తనకు ఈ పవిత్రమైన సేవ చేసే అవకాశాన్ని కల్పించారని పేర్కొన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం ఎంతో గొప్ప సేవ అని, ముఖ్యంగా కార్తీకమాసంలో శివస్వాములకు అన్నదానం చేయడం ఆధ్యాత్మికంగా ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు.భగవంతుడి ఆశీస్సులతో ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తానని ఎరుకల సంధ్యా రాందాస్ గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి ఆదిమూలం శంకర్, వీరమల్ల దాసు గౌడ్, గోగులోతు శంకర్ నాయక్, పోయిని నరసింహ యాదవ్, దోర్నాల గజేందర్, ముప్పిడి కృష్ణ, నరసింహ ఎల్ఐసి, కందగట్ల శ్రీను, పున్న శివ, భీమన గోని బాల శివ తదితరులు పాల్గొన్నారు

ప్రత్యక్ష ప్రజా గొంతుక
TGTEL/25/A1032

టిప్పు సుల్తాన్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మహేశ్వరం ముస్లిం కమిటీ నాయకులు



(ప్రజాగొంతుక మహేశ్వరం నవంబర్ 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా పోలీస్ స్టేషన్ పక్కన మహేశ్వరం ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో భారతదేశ స్వతంత్ర సమరయోధుడు తొలి ముస్లిం వీరుడు దేశం కోసం ప్రాణాలర్పించిన భారతదేశ ముద్దుబిడ్డ అలుపెరుగని పోరాట యోధుడు.భారతదేశ చరిత్రలో ధైర్యసాహసాలకు, దేశభక్తికి, పోరాట పటిమకు ప్రతీకగా నిలిచిన వీర యోధుడు మైసూరు పులి టిప్పు సుల్తాన్ 275 వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాముబ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన గొప్ప యోధుడు టిప్పు సుల్తాన్. తన రాజ్యాన్ని, ప్రజలను కాపాడుకోవడానికి చివరి శ్వాస వరకు పోరాడిన ఆయన వీరత్వం, త్యాగం, ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం.టిప్పు సుల్తాన్ ఆశయాలను, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకోవాలని, కులమతాలకు అతీతంగా ఐక్యత, సోదరభావం, దేశ సమైక్యతను కాపాడుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిస్తున్నాముఈ వీర యోధుని 275 వ జయంతి సందర్భంగా యావత్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, టిప్పు సుల్తాన్‌కు ఘనమైన నివాళులు అర్పిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ జామా మజీద్ ఇమామ్ సహాబ్ సయ్యద్ అహ్మద్ అలీ, ముస్లిం కమిటీ ప్రధాన కార్యదర్శి వక్ఫ్ బోర్డు రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ సమీర్, ముస్లిం కమిటీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ ఫరీద్, ముస్లిం కమిటీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, కోశాధికారి మహమ్మద్ అబ్దుల్ గులం దస్తగీర్ హాజీ, జామ మజీద్ మౌజన్ సహాబ్ మహమ్మద్ ముస్తాక్ ఖాద్రి, చోటి మజీద్ ఇమామ్ సహాబ్ సయ్యద్ అమేర్ అలీ, మజీద్ ఇ హజరత్ కమల్ షావలి రహమతుల్లా అలై మౌజన్ సహాబ్ మహమ్మద్ సాజిత్ మీర్జా, గ్రామ పెద్ద మహమ్మద్ అబ్దుల్ వాహెద్ ముక్రామ్, మహమ్మద్ అబ్దుల్ వహీద్, గ్రామ యువకులు సయ్యద్ ఖలేక్ అలీ జమీల్, సయ్యద్ సోహెల్ అలీ, సయ్యద్ అత్తర్ అలీ, సయ్యద్ ఫైజాన్ అలీ, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



అయ్యప్ప దేవాలయంలో అన్నప్రసాద వితరణ

చౌటుప్పల్:(ప్రజా గొంతుక) శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన భక్తులు స్వర్గీయ మన్నే మాధవరెడ్డి , స్వర్గీయ పాటి సత్యనారాయణ రెడ్డి స్వర్గీయ పాటి అరుణ గార్ల జ్ఞాపకార్థం మన్నేకృష్ణారెడ్డి లాస్య శ్రీ దంపతులు కుమారులు మన్నే అక్షిత్ రెడ్డి మన్నె యోగేష్ రెడ్డి అయ్యప్ప మాలాదారులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ చేయడం ఎంతో ఆనందంగా మేము కోరుకున్న కోరికలు నెరవేర్చే విధంగా అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నామని అయ్యప్పని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి మాజీ అధ్యక్షులు కాంసెట్టి భాస్కర్ గురుస్వామి, దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి తూర్పాటి శంకర్ స్వామి, ఉప్పు ఆంజనేయులు తాడూరు పరమేష్ కంచరకుంట్ల వెంకటరెడ్డి గురు స్వామి, మలిగే శ్రీను గురు స్వామి, చింతల సుధాకర్ రెడ్డి స్వామి,గుండెబోయిన అంజయ్య గురుస్వామి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి కన్నె స్వామి, బండమీది మల్లేష్ కన్నె స్వామి ,సుక్క సుదర్శన్ స్వామి, యు నాగరాజు స్వామి, పాలమాకుల అశోక్ స్వామి, ఇమ్మడి ఈశ్వర్, ఓర్సు రాజు స్వామి, పస్తం చిన్ని కృష్ణ స్వామి తదితర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారఅని తూర్పాటి శంకర్ గురుస్వామి ప్రధాన కార్యదర్శి దేవాలయ కమిటీ వారు తెలిపారు.

హైదరాబాద్ లో ప్రజా గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



కెచ్చెల రంగారెడ్డిప్రజా గొంతుక నవంబర్ 20 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి ములకలపల్లి:డిసెంబర్ 29 న హైదరాబాద్ లో నిర్వహించనున్న'ప్రజా గర్జన – ఛలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కెచ్చెల రంగారెడ్డి పిలుపునిచ్చారు.రాచన్నగూడెం గ్రామంలో గురువారం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.మోదీ,అమిత్ షాల నాయకత్వంలోని బీజేపీ,ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం ప్రజల ప్రాథమిక పౌర,ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తోందని విమర్శించారు.ఓటు చోరీ,సంపద చోరీ,పార్లమెంట్ చోరీ,జిందగీ చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు.దేశభక్తి,దైవభక్తి ముసుగులో ప్రజావ్యతిరేక,దేశద్రోహ విధానాలను అమలు చేస్తోందని మండిపడ్డారు.దేశంలోని కీలక వనరులు,ఖనిజ సంపద,ప్రభుత్వ ఆస్తులు,పరిశ్రమలను ఆదానీ,అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా కట్టబెడుతోందని విమర్శించారు.ఎల్ఐసీ,బ్యాంకింగ్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ దేశ,విదేశీ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను అప్పగిస్తోందన్నారు.కోట్లాది మంది పౌరుల ఓట్లను తొలగించి,మరోవైపు చొరబాటుదారుల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు.ప్రజలు శతాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న ప్రాథమిక హక్కులు,కార్మిక,కర్షక హక్కులతో పాటు దళితులు,ఆదివాసీలు,పేదల హక్కులను హరిస్తోందన్నారు.ప్రజలకు మాట్లాడే,ప్రశ్నించే హక్కు లేకుండా నిర్బంధ విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు,అణచివేత విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామికవాదులు,పౌర సమాజం పెద్ద ఎత్తున నిరసనకు సిద్ధం కావాలని కోరారు.ఎన్నికల హామీలు అమలు చేయాలితెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని,అయితే కొన్ని పథకాలను అరకొరగా అమలు చేసి మిగిలిన హామీలను విస్మరించిందని కెచ్చెల రంగారెడ్డి,జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం విమర్శించారు.పాలనలో కాలం గడుస్తున్నా హామీల అమలులో మాత్రం నిర్లక్ష్యం కొనసాగుతోందన్నారు.ప్రభుత్వం తక్షణమే ఈ డిమాండ్లను అమలు చేయాలని వారు కోరారు. – పెండింగ్ లో ఉన్న పెన్షన్లను పెంచి అమలు చేయాలి. – కార్మికులకు ప్రకటించిన చేయూత పథకాన్ని అమలు చేయాలి. – పెండింగ్ ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలి. – ఉపాధి హామీ పథకాన్ని 250 రోజులకు పొడిగించి, రోజువారీ వేతనం రూ.700 చెల్లించాలి. – పెండింగ్ స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి. – కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.42 వేలు చెల్లించాలి. – ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి. – వ్యవసాయ కార్మికులకు చేయూత పథకాన్ని వర్తింపజేయాలి. – పేద రైతులు, కౌలు రైతులకు కూడా చేయూత పథకాన్ని అమలు చేయాలి. – మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్న హామీని నెరవేర్చాలి. – ఆటో కార్మికులకు, వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలి. – ప్రజలకు ఇచ్చిన అన్ని ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలి.ఈ డిమాండ్ల సాధన కోసం సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 29న హైదరాబాద్ లో భారీ ప్రదర్శన,బహిరంగ సభతో 'ప్రజా గర్జన – ఛలో హైదరాబాద్'కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రజలు,కార్మికులు, రైతులు,వ్యవసాయ కార్మికులు,విద్యార్థులు,యువత,ప్రజాస్వామికవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కరువు సహాయక చర్యలు చేపట్టాలిరాష్ట్రవ్యాప్తంగా కరువు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మాటలకే పరిమితం కాకుండా తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు.గ్రామాల్లో మంచినీరు,పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని,పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు.ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టి కూలీలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం,జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు,కెచ్చెల కల్పన,అమర్లపూడి రాము,నూపా భాస్కర్,గోకినేపల్లి ప్రభాకర్,జాటోత్ కృష్ణ,మధుసూదన్ రెడ్డి, ఈసం శంకర్,మాచర్ల సత్యం,పోతుగంటి లక్ష్మణ్,కల్లూరి కిషోర్,రాచన్నగూడెం సర్పంచ్ మడకం విజయ, ఉప సర్పంచ్ వగ్గెల వెంకటేష్,నకిరికంటి నాగేశ్వరరావు,పద్దం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన చైర్‌పర్సన్ మొగుదాల పావనిరమేష్‌గౌడ్



చౌటుప్పల్:(ప్రజా గొంతుక) రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీ 9వ వార్డు శివాజీ నగర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చేందుకు కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జీలు, మున్సిపల్ అధికారుల సమన్వయంతో రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తామని తెలిపారు.ప్రతి కౌన్సిలర్ తమ వార్డులోని అర్హత కలిగిన ప్రతి కుటుంబాలకు బీమా నమోదు చేయించే లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు ప్రతి కుటుంబానికి భరోసా కల్పించే ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం గర్వకారణమని, ఆత్మసంతృప్తినిచ్చే విషయమని పేర్కొన్నారు.మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నమోదు కోసం రేషన్ కార్డు, అందులోని కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులతో సంబంధిత వార్డు ఇన్‌చార్జిని సంప్రదించాలని, దరఖాస్తు నమోదు అనంతరం ఇచ్చే ఐడీ నంబర్‌ను భద్రపరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు, హన్ను మహమ్మద్, కో-ఆప్షన్ సభ్యులు బాబా షరీఫ్, షేక్ నవీబీ, జానీ బాబా, నాయకులు దేప రమ్య రాజు, సురుకంటి బాలకృష్ణారెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్.ఓ. అంజయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, వార్డు అధికారి రామ్ నారాయణమూర్తి, జవాన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు. శివాజీ నగర్ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై పథకంలో నమోదు చేసుకున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తాను

మహబూబాబాద్ జిల్లా,ప్రజా గొంతుక జంగిలిగొండ గ్రామంలోని ప్రభుత్వ భూములను ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించే బాధ్యత తనదేనని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ స్పష్టం చేశారు. శుక్రవారం జంగిలిగొండ గ్రామంలో పైలట్ కార్యక్రమంగా ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ఆయన ప్రారంభించారు.గ్రామంలో ఇప్పటికే నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించామని, ఆ భూములను వ్యక్తిగత ప్రయోజనాలకు కాకుండా,గ్రామ ప్రజల ఉమ్మడి అవసరాలకు వినియోగిస్తామని తెలిపారు.ఇందుకోసం జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటామన్నారు.మల్యాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దూరంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అందుకే జంగిలిగొండలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూమిలోనే ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా, రేషన్ కార్డు ఉన్నవారితో పాటు లేని అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా ప్రయోజనం కలుగుతుందని వివరించారు. గ్రామంలో 12 మంది లబ్ధిదారుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేశారు. సీసీ రోడ్లు,అంతర్గత రహదారులు,మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పురుషోత్తం, తహసీల్దార్ రాజేశ్వర్,ఎంపీడీవో రఘుపతిరెడ్డి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మెడికల్ కళాశాల చీఫ్ అడ్వైజర్ దేవరం ప్రకాశ్ రెడ్డి, సర్పంచ్ గుండెల రేణుక, ఉపసర్పంచ్ కొయ్యల అనిల్, వార్డు సభ్యుడు బోయిని వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి గూగులోత్ రాములు,శశి, సుమలత,వీవో అధ్యక్షురాలు గోల్కొండ శ్రీదేవి, సీఏ గోల్కొండ స్రవంతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యక్ష ప్రజా గొంతుక
TGTEL/25/A1032



షేక్ అలీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆవుల రాజిరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 20: మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు,జిల్లా మైనార్టీ శాఖ వైస్ చైర్మన్ షేక్ అలీ జన్మదినం సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,శివంపేట మండల కేంద్రానికి విచ్చేసి షేక్ అలీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్ రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,పెద్దపట్లూరి మాధవరెడ్డి,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బుర్ర మురళి గౌడ్,వారాల గణేష్,కమలయ్య గారి వెంకటేష్,గేమ్ సింగ్,దుర్యా నాయక్,కిషన్ నాయక్,దేవన బోయిన కృష్ణ,బిచ్కుందు నాగేష్,బిచ్కుందు సంతోష్,సంఘని శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఏళ్ల నిరీక్షణకు తెర దివ్యాంగుడి ఇంటికే వెళ్లి పెన్షన్ అందించిన చైర్‌పర్సన్,

ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 20)సూర్యాపేట:ప్రభుత్వ పింఛన్ కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఓ దివ్యాంగుడికి ఎట్టకేలకు ఊరట లభించింది. కదలలేని స్థితిలో ఉండి, పింఛన్ కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగలేని అతడి పరిస్థితిని గుర్తించిన సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి మానవతా దృక్పథంతో స్పందించారు. బాధితుడి వద్దకే స్వయంగా వెళ్లి పింఛన్ అందించి అండగా నిలిచారు.సూర్యాపేట పట్టణంలోని 46వ వార్డుకు చెందిన గాదె గణేష్ (యోగేశ్వర్ కుమారుడు) ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ పింఛన్ కోసం ఎదురు చూస్తున్నారు. దివ్యాంగుడైన ఆయన కదలలేని పరిస్థితిలో ఉండటంతో పింఛన్ కోసం కార్యాలయాలకు వెళ్లడం కూడా కష్టంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న చైర్‌పర్సన్ నివేదిత లక్ష్మాధి జిల్లా కేంద్రంలో స్వయంగా శుక్రవారం రోజున గణేష్ ఇంటికి వెళ్లి పింఛన్ అందజేశారు.ఏళ్ల తరబడి ఎదురుచూసిన పింఛన్ తన ఇంటి వద్దకే వచ్చి అందడంతో గణేష్, ఆయన కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితుల్లో ఉన్న దివ్యాంగుడి కష్టాన్ని గుర్తించి, ఆయన వద్దకే వెళ్లి సహాయం అందించడం పలువురిని కదిలించింది.ప్రజాప్రతినిధుల బాధ్యత కేవలం సమస్యలను వినడానికే పరిమితం కాకుండా, బాధితుల వద్దకు వెళ్లి వారి ఇబ్బందులను తెలుసుకుని పరిష్కారానికి చొరవ చూపడంలోనూ ఉందని ఈ ఘటన చాటిచెప్పింది. అధికారం అంటే ప్రజలకు అందుబాటులో ఉండి, అవసరమైన సమయంలో అండగా నిలవడమేనని నివేదిత లక్ష్మాధి చూపిన చొరవకు స్థానికులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 46వ వార్డు ఇన్‌చార్జ్ దంతాల సాయి నవీన్, పలువురు నాయకులు పాల్గొన్నారు.





మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్‌లకు ఘన సన్మానం

నూతనంగా ఎన్నికైన తోలెం కళ్యాణి, మడకంనాగమణికి అభినందనలు తెలిపిన కృష్ణ సాగరం సర్పంచ్ తాటివాని...ప్రజా గొంతుక ప్రతినిధి

నవంబర్: 20 బూర్గంపాడు మండల కేంద్రంశుక్రవారం. నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన తోలెం కళ్యాణి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన శ్రీమతి మడకం నాగమణి .కృష్ణసాగర్ సర్పంచ్ తాటి వాణి మరియు ముసలమడుగు సర్పంచ్ పూనెం సురేందర్ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన చైర్మన్, డైరెక్టర్‌లకుహృదయపూర్వకఅభినందనలుతెలియజేస్తూ, రైతుల సంక్షేమం, మార్కెట్ కమిటీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల మాజీ జడ్పీటీసీ బట్ట విజయగాంధీ గారు, మండల కమిటీ సభ్యుడు కృష్ణసాగర్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన వారికి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు. .



చండూర్ లో ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభం:

ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లేష్ మర్రిగూడ ,చండూర్:

చండూరుమున్సిపాలిటీలోమరియు చండూరుపట్టణంలోని పిఆర్ఆర్ (గెస్ట్ హౌస్)లో శుక్రవారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు చేయూత పెన్షన్లు మంజూరు ప్రొసీడింగ్స్ ను చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, కమిషనర్ ఎల్ .మల్లేశం పంపిణీ కార్యక్రమం చేశారు. సిద్దిపేట జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా భరోసా,ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, కమిషనర్ ఎల్.మల్లేశంమాట్లాడుతూ, బీమా పథకం డిసెంబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని వారు తెలిపారు.



రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్

చైర్మన్ గా వత్తుల నారాయణ నియామకం

(ప్రజాగొంతుక మహేశ్వరం నవంబర్ 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ శాసన సభ్యులు కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి(కేఎల్ఆర్) మరియు రంగారెడ్డి జిల్లా ఎస్సి డిపార్ట్మెంట్ అధ్యక్షుడు శ్రీ క్యారగారి శ్రీధర్ చేతుల మీదుగా రంగారెడ్డి జిల్లా ఏస్సి డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గా వత్తుల నారాయణ అను నేను నియామకం పత్రం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎల్మెటి అమరేందర్ రెడ్డి,కందుకూరు మండలం అధ్యక్షుడు రానా ప్రతాప్ రెడ్డి ,ఓం ప్రకాష్ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ, జి రామచందర్ రంగారెడ్డి జిల్లా ఉప అధ్యక్షుడు,మహేశ్వరం నియోజకవర్గం ఉప అధ్యక్షుడు మైత్రి ఆనంద్, ఐ ఎన్ టి యు సి మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు నడికూడ శివ,సీనియర్ నాయకులు బి జంగయ్య, ఆవుల యాదయ్య,మహేశ్వరం మండలం ఎస్సి డిపార్ట్మెంట్ అధ్యక్షుడు కప్పల రాజు, మహేశ్వరం మండలం క్రిస్టియన్ మైనారిటీ కో ఆర్డినేటర్ స్వామి, మహేశ్వరం మండలం ఎస్సి డిపార్ట్మెంట్ ఉప అధ్యక్షుడు బాట రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల బీమా భరోసా

భీమదేవరపల్లి/ప్రజాగొంతుక న్యూస్/నవంబర్ 20: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ జీవిత బీమా పథకం ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీఓ నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్హులైన వారు ఇందిరమ్మ జీవిత బీమా పథకానికి దరఖాస్తు చేసుకొని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొడిగే శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి గుడికందుల మధు, వార్డు సభ్యులు బొల్లంపల్లి రాజయ్య, మంద పద్మ, దర్శనపల్లి మంగ, మెరుగు శోభ, మొలుగు కవిత, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుళ్ళ పూర్ణచందర్, గ్రామ సీనియర్ నాయకులు పొన్నాల మురళి, బొల్లంపల్లి రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.





ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపై ప్రత్యేక దృష్టి. గ్రామాల్లో నమోదు శిబిరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపీడీవో ముత్యాలరావు..

ప్రజా గొంతుక ప్రతినిధి నవంబర్: 20 అశ్వాపురం: మండలంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు ప్రక్రియను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని అశ్వాపురం, గొందిగూడెం కొత్తూరు, ఏలకలగూడెం, సంద్రలబోడు, చింతిర్యాల, సీతారామపురం గ్రామాల్లో నిర్వహిస్తున్న నమోదు శిబిరాలను ఎంపీడీవో ముత్యాలరావు పరిశీలించారు. ఈ సందర్భంగా శిబిరాల్లో జరుగుతున్న నమోదు ప్రక్రియను పరిశీలించి, వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి కుటుంబం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.



మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా....

అంగన్ వాడి సెంటర్ల లోని పిల్లలకు పలకలు పండ్లు పంపిణీ.

ప్రజా గొంతుక న్యూస్ గద్వాల. ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఇటిక్యాల మండలం చాగాపురం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లలో సర్పంచ్ బుస్కలి సావిత్రమ్మ పరశురాముడు ఆదేశానుసారం ఉప సర్పంచ్ కురువ పరశురాం ఆధ్వర్యంలో (1) వ వార్డు సభ్యులు కురువ అంజనేయులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంగన్ వాడి చిన్నారులకు పండ్లు పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆయాలు కురువ కృష్ణ బుడ్డ హుస్సేన్ చాకలి లింగన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యక్ష ప్రజా గొంతుక
TGTEL/25/A1032

6 కోట్లు ఉన్నా బేతోలుకు చిన్నచూపేనా?





నెత్తిపై కత్తిలా వేలాడుతున్న 11 కేవీ లైన్
మహబూబాబాద్ జిల్లా, ప్రజా గొంతుక
హైటెన్షన్ వైర్ల షిఫ్టింగ్ కోసం ప్రభుత్వం మహబూబాబాద్ మున్సిపాలిటీకి రూ.6 కోట్లు మంజూరు చేసిందని చెబుతుంటే, మరి 6వ వార్డు బేతోలు గ్రామానికి ఆ నిధులు ఎందుకు చేరడం లేదని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిధులు ఉన్నా, ఫిర్యాదులు ఇచ్చినా ఫైళ్లు కదలడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ మాజీ వార్డు సభ్యులు షేక్ ఖాదర్ బాబా పత్రికా ప్రకటన విడుదల చేశారు.బేతోలు బీసీ కాలనీలో నివాస గృహాలపై నుంచి వెళ్తున్న 11 కేవీ లైన్ నెత్తిపై కత్తిలా వేలాడుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మద్దినాల ఉపేంద్ర ఇంటి నుంచి నెల్లూరి వెంకన్న ఇంటి వరకు ఈ ప్రమాదకర లైన్ ఉందని,గతంలో వర్షానికి వైరు తెగి ఇళ్ల మధ్య పడటంతో టీవీలు,ఫ్యాన్లు కాలిపోయాయని, తృటిలో పెను ప్రమాదం తప్పిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు నిత్యం భయంతోనే బతుకుతున్నారని తెలిపారు.ఈ లైన్ షిఫ్టింగ్ కోసం విద్యుత్ శాఖ ఏఈకి ఫిబ్రవరి 27న, జిల్లా కలెక్టర్ కు జూన్ 16న, విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయంలో జూలై 7న లిఖితపూర్వకంగా వినతిపత్రాలు ఇచ్చినట్లు ఖాదర్ బాబా తెలిపారు. నెలలు గడుస్తున్నా స్పందన లేదని,ఇదే పరిస్థితి కొనసాగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు నిలదీస్తున్నారు.ప్రస్తుతం మొగిలిచర్ల సబ్ స్టేషన్ నుంచి సరఫరా అవుతుండటంతో రోజుకు 2 నుంచి 4 గంటలు కోతలు ఉంటున్నాయని, మహబూబాబాద్ టౌన్ సబ్ స్టేషన్ నుంచి నేరుగా సరఫరా ఇచ్చి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాలను కూడా స్థానిక స్థాయిలో అమలు చేయడం లేదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే కంటే, ముందే 11 కేవీ లైన్ ను మెయిన్ రోడ్డు వైపుకు షిఫ్ట్ చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్ బాబా,6వ వార్డు బేతోలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ పాలక వర్గం సాధారణ సమావేశం

చౌటుప్పల్:(ప్రజా గొంతుక) వ్యవసాయ మార్కెట్ కమిటీ చౌటుప్పల్ కార్యాలయం నందు మార్కెట్ కమిటీ చైర్మెన్ ఉబ్బు వెంకటయ్య అధ్యక్షతన పాలకవర్గ సాధారణ సమావేశము ఏర్పాటు చేశారు ఈ సమావేశము లో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చౌటుప్పల్ నందు సమీకృత ప్రభుత్వ కార్యలయంలు నిర్మాణంలో భాగంగా నూతన మార్కెట్ యార్డ్ నిర్మాణంనకు గాను మల్కాపురం వద్ద 5 ఎకరముల అనువైన ప్రభుత్వ స్థలమును మార్కెట్ యార్డ్ కి కేటాయించి రైతులకు ఉపయోగార్థం వారు పండించిన పంటను అమ్ముకొనుటకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వుండే విధముగా ప్రభుత్వ స్థలంను కేటయించవలసిందిగా పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పురపాలకసంఘము చౌటుప్పల్ అధ్యకురాలు ఫావని రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పి ఏ ఎస్ చైర్మెన్ రఘుమారెడ్డి వెలిమినేడు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు బోయ వెంకటేష్, కరంటోతు శంకర్ నాయక్ ,దిల్లి చంద్రకళ , మహమ్మద్ గౌస్ ఖాన్ ,చిమ్మల వెంకట్ రెడ్డి ,కొమ్ము లక్ష్మయ్య ,పబ్బు శ్రీకాంత్ గౌడ్ , మర్రి రాజి రెడ్డి , సూర్వి వెంకటేష్ గౌడ్ , కాటేపల్లి నవీన్ గౌడ్ ,దాచేపల్లి విజయ్ కుమార్, గజ్జెల కృష్ణ మూర్తి,మార్కెట్ కమిటీ కార్యదర్శిశ్రీ వి.రవీందర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

నేటి బాలలే రేపటి పౌరులు బాలసదనంలో ఘనంగా బాలల దినోత్సవం



మహబూబాబాద్ జిల్లా,ప్రజా గొంతుక పిల్లల హక్కుల పరిరక్షణ,ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పిలుపునిచ్చారు.యూనివర్సల్ చిల్డ్రన్స్ డే సందర్భంగా మహబూబాబాద్ పట్టణం బాలసదనంలో జిల్లా మహిళా,శిశు సంక్షేమశాఖ,బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులని, వారికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నిరోధం కోసం అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అనంతరం 5 చిల్డ్రన్స్ కేర్ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. వ్యాసరచన, చిత్రలేఖనం, క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. చలికాలం నేపథ్యంలో స్వెటర్లు, కరాటే యూనిఫామ్ అందజేశారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి,వారితో కలిసి భోజనం చేసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.స్పెషల్ అడాప్షన్ ఏజెన్సీ కేంద్రం ఏర్పాటు కోసం పాత భవనాన్ని పరిశీలించి, మరమ్మత్తుల కోసం వెంటనే నిధులు మంజూరు చేశారు. 0 నుంచి 6 సంవత్సరాల వదిలివేయబడిన పిల్లలు, అడాప్షన్ పిల్లల కోసం ఈ కేంద్రం ఏర్పాటు చేస్తామని,తక్షణమే ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శిరీష, సిడబ్ల్యుసి చైర్పర్సన్ నాగవాణి, బాలల పరిరక్షణ అధికారి (డీసీపీఓ), చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యుసీ) సభ్యులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న ప్రజా గొంతుక న్యూస్,
(నవంబర్ 20)సూర్యాపేట: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని 48వ వార్డులో శుక్రవారం ఒంటరి మహిళ, వితంతు, వృద్ధులు, వికలాంగులు, గీతా కార్మికులకు మంజూరైన 35 మందికి చేయూత పింఛన్లను అందజేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలో పేద ప్రజలకి ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలు 200 యూనిట్ల వరకు గృహాలకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పేదలకు సన్న బియ్యం, పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. 2029 లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మరో పర్యాయం గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కౌన్సిలర్ వీర్ల వాసు, సయ్యద్ సలీం, భరత్, డాక్టర్ యాదగిరి, మహేష్,నాగరాజు, బోనగిరి లక్ష్మణ్, వార్డు ఆఫీసర్ వీసారపు శ్రీనివాసరెడ్డి, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం

సూర్యాపేట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 20)సూర్యాపేట: పుస్తక పఠనంతోనే విజ్ఞానం పెంపొందుతుందని సూర్యాపేట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. శుక్రవారం జిల్లా గ్రంధాలయ శాఖ వారోత్సవాల చివరి రోజు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అనంతరంమాట్లాడుతూ విద్యార్థులు సెల్ఫోన్ల వినియోగాన్ని తగ్గించి పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పుస్తక పఠనం ప్రాముఖ్యతను వివరించారు. వారానికి కనీసం ఒకరోజు గంటపాటు గ్రంథాలయంలో గడపాలని, పాఠ్యపుస్తకాలతో పాటు మహనీయుల జీవిత చరిత్రలు, దేశ చరిత్రను చదవాలని కోరారు. దినపత్రికల్లో, పుస్తకాలలోని ముఖ్యాంశాలను నోట్బుక్లో రాసుకోవడం ద్వారా సృజనాత్మకత పెరుగుతుందన్నారు. సెల్ఫోన్ సంస్కృతికి స్వస్తి పలికి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించేందుకు ప్రభుత్వం పాఠశాలల్లో పఠన గదుల ఏర్పాటుకు, పత్రికలు, మాసపత్రికల కొనుగోలుకు నెలకు రూ.వెయ్యి కేటాయిస్తోందని వివరించారు. ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, ఐటీ రంగం ఎంతో అభివృద్ధి చెందిందని విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని విద్యార్థులు తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సెక్రటరీ రామచంద్రనాయక్, మరో గ్రంథాలయ ఉద్యమం రాష్ట్ర కన్వీనర్ కస్తూరి ప్రభాకర్,లైబ్రేరియన్ రంగారావు, జూనియర్ అసిస్టెంట్ సృజన,సిబ్బంది నిర్మల పావని లక్ష్మమ్మ ఉమ పిఈటి ప్రమీల నెంబర్. 02స్కూల్, జీజేయం,జడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





అఫ్రోజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 20:మెదక్ జిల్లా.శివంపేట మండలం,మగ్దుంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు అఫ్రోజ్ జన్మదిన సందర్భంగా శివంపేట మండల ప్రముఖ సంఘ సేవకులు,తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా హైదరాబాదులోని తన స్వగృహంలో అఫ్రోజ్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షేక్ జుబేర్,అజయ్,అక్బర్,నుమాన్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ తీగలు తగిలి హార్వెస్టర్ యంత్రం దగ్ధం

ప్రజా గొంతుక/న్యూస్/ హత్నూర/నవంబర్ 20 సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ముచ్చర్ల గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ శివారులో ఓ రైతు వ్యవసాయ పొలంలో హార్వెస్టర్ మిషన్ తో వరి కోస్తుండగా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు తగిలి మంటలు చేలరేగి మిషన్ పై పడ్డాయి.దీంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు వ్యాపించినట్లు తెలిపారు. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ వాహనం నుండి కిందకు దిగి పరుగు తీయగా భారీగా చెలరేగిన మంటలకు హార్వెస్టర్ మిషన్ పూర్తిగా కాలి బూడిదయింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2026 లోగో

మస్కట్ ఆవిష్కరించిన కలెక్టర్ మహబూబాబాద్ జిల్లా, ప్రజా గొంతుక


రాష్ట్ర ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో



జరుగనున్న 8వ ఎడిషన్ ఖేలో ఇండియా నేషనల్ యూత్ గేమ్స్ - 2026 లోగో, మస్కట్ గోడ పత్రికలను కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆవిష్కరించారు.డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ తో పాటు వరంగల్, నిజామాబాద్, ఖమ్మం,మహబూబ్ నగర్, కరీంనగర్ పట్టణాలలో జాతీయ యువజన క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మన రాష్ట్రంలో నిర్వహిస్తున్న జాతీయ క్రీడలకు జిల్లాలోని యువత, క్రీడాకారులకు అవగాహన కల్పించడానికి, విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.క్రీడలకు సంబంధించిన లోగో, మస్కట్ లను జిల్లాలోని క్రీడా ప్రాంగణాలు,బస్ స్టాండ్ లు,ప్రధాన కూడళ్లలో కటౌట్లు, బ్యానర్లు, పోస్టర్ల ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పురుషోత్తం, రెవెన్యూ అదనపు కలెక్టర్ అనిల్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఓలేటి జ్యోతి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర నుంచి నెలకొండపల్లికి
అక్రమంగా ఇసుక రవాణా

ప్రజా గొంతుక ప్రతినిధి ఖమ్మం నెలకొండపల్లిలో ఉదయం



సమయంలో నేలకొండపల్లి పోలీసు వారు కొత్త కొత్తూరు గ్రామం నందు వాహనాల తనిఖీ చేస్తూ కోనంగి రమేష్ తండ్రి వెంకటేశ్వర్లు, మేడ నాగరాజు తండ్రి వెంకన్న అను వారు ఇసుక ను రెండు ట్రాక్టర్లతో ఆంధ్రా నుంచి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను నేలకొండపల్లికి తరలిస్తుండగా కొత్త కొత్తూరు వద్ద పట్టుకొని, పంచనామ జరిపి సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయనైనది.ఆంధ్ర నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నేలకొండపల్లి ఎస్సై హెచ్చరించినారు.

ఇందిరమ్మ బీమా పథకాన్ని 17వ వార్డు ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలి



చౌటుప్పల్:(ప్రజా గొంతుక)తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ బీమా పథకాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,చౌటుప్పల మున్సిపాలిటీ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ సహకారాలతో చౌటుప్పల్ పురపాలక సంఘం 17వ వార్డులో ఇందిరమ్మ బీమా పథకాన్ని 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలుకోఆప్షన్ మెంబర్ పస్తం గంగారాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలిఇందిరమ్మ బీమా పథకంను ప్రతి ఒక్కరు మీ రేషన్ కార్డుతో పాటు రేషన్ కార్డులో ఉన్న సభ్యుల ఆధార్ కార్డు తీసుక వచ్చి ఇందిరమ్మ బీమా సెంటర్ దగ్గర కంప్యూటర్ లో పేర్లు నమోదు చేసుకోవాలిఈ భీమా వలన కుటుంబ యజమానికి దురదృష్టవశత్తు ఎలాంటి ఆటంకం జరిగిన ఆ కుటుంబం వీధిన పడకుండాఆ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ బీమా పథకం ఎంతో ఉపయోగపడుతుందని ఆ కుటుంబం ఇతరులపై ఆధారపడకుండా తమ జీవనాన్ని గడపటానికి తన కుటుంబ పిల్లలను చదివించడానికి ఎంతో దోహదపడుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమల్ల సత్తయ్య గౌడ్,ఐ ఎన్ టీ యు సిమున్సిపల్ అధ్యక్షులుముత్యాల గణేష్ కుమార్,ప్రధాన కార్యదర్శి ఎం డీ తాజుద్దీన్,ఉపాధ్యక్షులు ఎర్రబోతు దయాకర్ రెడ్డి,కోట్ల సాయికిరణ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముత్యాల మహాలక్ష్మి ప్రధాన కార్యదర్శి కోట్ల పారిజాత గంటల శంకర్ రెడ్డి, బిల్ కలెక్టర్ ఎం డి హమీద్ పాషా, అంతటి అలివేలు, 17వ వార్డు పెద్దలు పాల్గొన్నారు.



ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత బీమా

సొసైటీ చైర్మన్ భీమ్ రెడ్డి.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పీరంపల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం గ్రామ సర్పంచ్ గడ్డం వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సొసైటీ చైర్మన్ భీమ్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. గోపాల్,ఎంపీడీఓ రామకృష్ణ నాయక్ ప్రారంభించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు మరియు ఉద్యోగస్తులకు కూడా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా వర్తిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్,మార్కెట్ డైరెక్టర్ తమ్మలి రామచంద్రయ్య, సొసైటీ డైరెక్టర్,కృష్ణ,మాజీ ఎంపీటీసీ ఆనందం,వివిధ గ్రామాల సర్పంచులు మరియు పీరంపల్లి గ్రామ ఉపసర్పంచ్ శాంత మొగులయ్య,పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్ దళిత చైతన్య సభ వాయిదా నవంబర్

24కు మార్పు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఉక్కుల అశోక్ !!?

ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లేష్ మర్రిగూడ: టిపిసిసి మరియు ఏఐసిసి ఆదేశాల మేరకు ఈనెలనవంబర్22వ తేదీననాగర్‌కర్నూల్‌లో నిర్వహించాల్సిన దళిత చైతన్య సభను నవంబర్ 24వ తేదీకి వాయిదా వేసినట్లు స్టేట్ జనరల్ సెక్రటరీడా. ఉక్కుల అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా,టి పి సి సి, ఎస్సీడిపార్ట్మెంట్ రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్లమెంట్ ఇన్‌చార్జిలు, జిల్లా చైర్మన్లు, ఇతర ముఖ్య నాయకులు సభ తేదీలో జరిగిన మార్పును గమనించి, నవంబర్ 24వ తేదీన సభ విజయవంతానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన కోరారు. సభ తేదీలో మాత్రమే మార్పు జరిగిందని, సభకు సంబంధించిన ఇతర వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

రైతుల సంక్షేమం, మార్కెట్ యార్డు అభివృద్ధికి నూతన పాలకవర్గం సమష్టిగా కృషి చేయాలి పినపాక ఎమ్మెల్యే, పాయం వెంకటేశ్వర్లు



ప్రజాగంతుక ప్రతినిధి నవంబర్: 20 బూర్గంపాడు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన మార్కెట్ కమిటీ నూతన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని నూతన పాలకవర్గం బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు:లి చైర్మన్: తోలెం కళ్యాణి.వైస్ చైర్మన్: కాకా రాములులి డైరెక్టర్లు: లోడిగ సత్యనారాయణపాల్వంచ శ్రీను యెనిక మంగమ్మసోడే వెంకటేశ్వర్లుధరావత్ లలితయడుల్ల యేసు పునెం శ్యామ్ కుమారిగొగ్గెల రవిభూక్య సేవాలాల్‌మడకం నాగమణిట్రేడర్ ప్రతినిధులు:లి తాటి మౌనికలి తెల్లం వీరభద్రంఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించేలా కృషి చేయడంతో పాటు మార్కెట్ యార్డులో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మార్కెట్ కార్యకలాపాలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు.

హత్నూర ఇంద్ర క్రాంతి పథంలో డబ్బుల వ్యవహారంపై వివాదం!

రూ.75 వేల నగదు జమ కాలేదంటూ బాధితురాలి ఆవేదన.. అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు!అధికారుల సమన్వయ లోపమా? పర్యవేక్షణ వైఫల్యమా? ప్రజా గొంతుక/న్యూస్/హత్నూర/



నవంబర్20:హత్నూర మండలంలో ఇందిరా క్రాంతి పథం (ఐ కె పి) స్వయం సహాయక సంఘాల డబ్బుల వ్యవహారం వివాదాలకు దారితీస్తోంది. డ్వాక్రా సంఘాల ఆర్థిక లావాదేవీల విషయంలో పారదర్శకత కొరవాడిందని, అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే డ్వాక్రా గ్రూప్ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయం మండలంలో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. హత్నూర మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల లో స్వయం సహాయక సంఘాల నగదు లావాదేవీలపై తరచూ వివాదాలు తలెత్తుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. గత రెండు రోజుల క్రితం మండల కేంద్రం హత్నూర గ్రామానికి చెందిన మందారం స్వయం సహాయక సంఘానికి సంబంధించి రూ.75 వేల నగదు వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.బాధితురాలు దుర్గావేణి తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.డాక్రా గ్రూపు సభ్యులకు సంబంధించిన రూ.75వేల నగదును బ్యాంకులో జమ చేయాలనే ఉద్దేశంతో సీఏ కి అప్పగించినట్లు దుర్గావేణి తెలిపారు.ఈ విషయంపై సి ఎ ని ప్రశ్నించగా మాయ మాటలతో పొంతనలేని సమాధానాలు ఇస్తూ దాటవేసే ప్రయత్నాలు చేస్తున్నారని బాధితురాలు దుర్గ వేణి సంబంధిత జిల్లా అధికారులకు స్థానిక సర్పంచ్ నల్లోల్ల ఎల్లయ్య లకు పిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా గతంలోనూ డ్వాక్రా సంఘాల సభ్యులు,సీఏల మధ్య నగదు లావాదేవీల విషయంలో ఎన్నో సార్లు వివాదాలు చోటుచేసుకున్నట్లు మండల వ్యాప్తంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత కొన్ని నెలల క్రితం డ్వాక్రా గ్రూప్ సభ్యుల లావాదేవీల విషయంలో గందరగోళ పరిస్థితి ఏర్పడి ఓ సభ్యురాలు మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్న విషయం విధితమే.మండలంలో డ్వాక్రా గ్రూప్ సభ్యుల వ్యవహారంపై తలెత్తుతున్న వివాదం అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని పలువురు ఆరోపిస్తున్నారు.అధికారుల పర్యవేక్షణ ఎక్కడస్వయం సహాయక సంఘాల మహిళలు కష్టపడి పొదుపు చేసుకున్న సొమ్ము భద్రంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. అయినప్పటికీ నగదు లావాదేవీల విషయంలో తరచూ వివాదాలు తలెత్తుతుండటంతో అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని ప్రజల నుండి ప్రశ్నలు బలంగా వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా హత్నూర మండలంలోని డ్వాక్రా సంఘాల ఆర్థిక లావాదేవీలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి, రూ.75 వేల నగదు వ్యవహారంలో వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని బాధితులు కోరుతున్నారు. అలాగే సంఘాల ఖాతాల లావాదేవీలను తనిఖీ చేసి, బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాల సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ విషయం పై ఎ పి ఎం రాజశేఖర్ ను వివరణ కోరగా ,75 వేల రూపాయల మందారం గ్రూప్ సభ్యుల కు సంబంధించిన వ్యవహారాన్ని స్వయంగా వారి వద్దకు వెళ్ళి విచారిస్తామని తెలిపారు. తీరా చూస్తే సమస్యను పరిష్కరించాల్సిన సదరు అధికారి విధులకు గైరాజర్ కావడం గమనార్హం.

ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

చౌటుప్పల్:(ప్రజా గొంతుక) చౌటుప్పల్ మండలం, దేవలమ్మ నాగవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన 'ప్రతి ఇంటికి ఒక భరోసా.ప్రతి కుటుంబానికి ఆర్థిక రక్షణ' అనే లక్ష్యంతో కూడిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు.కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరేదైనా ఆపద సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా ఆదుకోవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. జీవిత బీమా ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత, భరోసా కల్పించాలనే గొప్ప సంకల్పంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయడానికి ముందుకు వచ్చిందని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడం,ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని అన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజల్లో ఈ పథకంపై విస్తృత అవగాహన కల్పించి, అర్హులైన వారందరికీ వివరాలు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురు కంటి అనూప్ రెడ్డి ,గ్రామపంచాయతీ కార్యదర్శి సుధాకర్ శర్మ,వార్డు సభ్యులు ఊదరి రమేష్ బొమ్మ అమరావతి బొమ్మ శ్వేత మల్కాపురం సుగుణమ్మ బుషిరెడ్డి నరేందర్ రెడ్డి,కుంటి పారిజాత ఉపాధి హామీ సూపర్వైజర్ , వడ్డేపల్లి యశోద ఆశా వర్కర్ ,చట్టగల సత్తయ్య వడ్డేపల్లి నరసింహ, బొమ్మ సుమన్ కుంటి పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్...

జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం.ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి.ప్రజా గొంతుక న్యూస్ గద్వాల.ఎర్రవల్లి మండల కేంద్రంలోనిఅలంపూర్ మాజీ శాసనసభ్యులు, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎర్రవల్లి మండల కేంద్రంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీ. నర్సిరెడ్డి ఆధ్వర్యంలో పట్నం కాంప్లెక్స్ వెనుక భాగంలో, ఎర్రవల్లి చౌరస్తా వద్ద ఉదయం 10:00 గంటలకు ఈ శిబిరాన్ని ప్రారంభించారు.జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... అన్ని దానాలకంటే రక్తదానం ఎంతో గొప్పదని, ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.నాయకుల జన్మదిన వేడుకల సందర్భంగా పండ్లు, పలహారాలు, ఆహార పదార్థాలు పంపిణీ చేయడంతో పాటు రక్తదాన శిబిరాలు నిర్వహించడం కూడా ఎంతో అభినందనీయమన్నారు. రక్తదానం చేయండిప్రాణదాతలుగా నిలవండి అనే నినాదంతో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అలంపూర్ నియోజకవర్గ ప్రజలు డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ కి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని, ఆయన చేపట్టే ప్రతి కార్యక్రమంలో విజయాలు చేకూరాలని ఆకాంక్షిస్తూ రక్తదానం ద్వారా తమ అభిమానాన్ని, ఆశీర్వాదాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ సంధ్య బాబు 14 వ సారి రక్తదానం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీ. నర్సిరెడ్డి, మాజీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, పీఏసీఎస్ చైర్మన్ మధు నాయుడు, వైస్ చైర్మన్ శ్యాంసుందర్ రావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదాము, మండల జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి పరిపూర్ణాచారి, పల్లె నిర్మలరాజు, కొండేరు వెంకటేష్, అల్లాబకాస్, కుమ్మరి తిరుపతి, బాల్ రామ్, షేక్‌పల్లి బీసీ రెడ్డి, నారాయణ, ఇబ్రహీం, నాగరాజు, ఇటిక్యాల పీటర్, ప్రభాకర్, వేముల తిమ్మరాజు తదితరులు సంధ్య బాబును అభినందించారు.




సైక్లింగ్ రైడ్ పోస్టర్ ఆవిష్కరించిన రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 20 (ప్రజా గొంతుక) : యువతను మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి దూరం చేసి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. నేటి యువతే రేపటి దేశ భవిష్యత్తు అని, డ్రగ్స్ వ్యసనం యువత జీవితాలను ఛిన్నాభిన్నం చేయడమే కాకుండా కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతోందని అన్నారు. డ్రగ్స్ రహిత భారతదేశమే లక్ష్యంగా అక్షయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22న నిర్వహించనున్న సైక్లింగ్ రైడ్ పోస్టర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ క్రీడలు, వ్యాయామం, సైక్లింగ్ వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం ప్రభుత్వానికే పరిమితమైన బాధ్యత కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు.యువతలో మాదకద్రవ్యాల వినియోగంపై చైతన్యం కల్పించేందుకు అక్షయ స్ఫూర్తి ఫౌండేషన్ చేపడుతున్న సైక్లింగ్ రైడ్ అభినందనీయమన్నారు. ఈ నెల 22, ఆదివారం ఉదయం 6 గంటలకు 'నషా ముక్త్ భారత్ -- డ్రగ్స్ రహిత భారతదేశం' నినాదంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మెయిన్ గేట్ నుంచి ప్రారంభమై హైటెక్స్ మెయిన్ గేట్ వరకు సైక్లింగ్ రైడ్ కొనసాగుతుందని తెలిపారు. యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సైక్లింగ్ ఔత్సాహికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీశైలం కురుమ, రాజు శెట్టి, రాజశేఖర్, సిద్ధు, శ్రీను తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా.. కాకా రాములు..

ప్రజా గొంతుక ప్రతినిధి నవంబర్: 20 బూర్గంపాడు రైతు మార్కెట్ వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం -- అభినందనలు తెలిపిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు రైతు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా అశ్వాపురం మండలం గొందిగూడెం గ్రామానికి చెందిన కాకా రాములు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా కాకా రాములు మాట్లాడుతూ అశ్వాపురం మండల రైతాంగానికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. రైతులకు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి సమస్యలు ఎదురైనా, ఇతర రైతు సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తనకు ఈ అవకాశం కల్పించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకు కాకా రాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు కాకా రాములును అభినందించి, బూర్గంపాడు రైతు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.రైతాంగానికి సేవ చేసే అవకాశం లభించడం అభినందనీయమని, రైతుల సమస్యల పరిష్కారానికి కాకా రాములు కృషి చేయాలని ఆకాంక్షించారు.





మెట్రో పార్కింగ్‌లో హ్యాండిల్ లాక్ లేని బైక్‌లే టార్గెట్...నిందితుడిని పట్టుకున్న పోలీసులు

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 20 (ప్రజా గొంతుక) : మెట్రో రైల్వే స్టేషన్ల పార్కింగ్ ప్రాంతాల్లో నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న యువకుడిని మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి సుమారు రూ.3 లక్షల విలువైన ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సంగారెడ్డికి చెందిన ముత్యాల కల్యాణ్ రాజ్ (19) విద్యార్థి. ఇతడు మెట్రో స్టేషన్ల పార్కింగ్ ప్రాంతాల్లో తిరుగుతూ హ్యాండిల్ లాక్ చేయకుండా వదిలేసిన బైక్‌లను గుర్తించి చోరీలకు పాల్పడేవాడు. మియాపూర్ మెట్రో రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించిన పోలీసులు నిందితుడి అనుమానాస్పద కదలికలను గుర్తించారు. ఈ మేరకు విచారణలో అతడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. సందర్భంగా నిందితుడి నుంచి కన్వెషన్ కమ్ సీజర్ పంచనామా ద్వారా ఐదు చోరీ వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో యమహా మీ-15, కేటీఎం డ్యూక్, సుజుకీ యాక్సెస్, హోండా ప్యాషన్, టీవీఎస్ జూపిటర్ ఉన్నాయి. ఈ వాహనాలకు సంబంధించి మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఐదు కేసులు నమోదయ్యాయి. ద్విచక్ర వాహనాలను పార్క్ చేసిన ప్రతిసారీ హ్యాండిల్ లాక్ తప్పనిసరిగా వేయాలని, అదనపు వీల్ లేదా డిస్క్ లాక్‌లను ఉపయోగించాలని పోలీసులు సూచించారు.



ప్రత్యక్ష ప్రజా గొంతుక
TGTEL/25/A1032



సాయి నగర్ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 20 (ప్రజా గొంతుక) : చందానగర్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ సాయి నగర్ కాలనీలో నెలకొన్న యుజిడి జెట్‌లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. జలమండలి అధికారులతో కలిసి శుక్రవారం ఆయన కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జెట్‌లెట్ సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు పొంగిపొర్లుతూ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్య పునరావృతం కాకుండా పక్కా ప్రణాళికతో శాశ్వత జెట్‌లెట్ నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనులు యుద్ధప్రాతిపదికన ప్రారంభించి, నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, జలమండలి డిజి నారాయణ, మేనేజర్ శిరీష, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, నరేందర్ బల్ల, స్వామి, కాలనీవాసులు పాల్గొన్నారు.

మహిళా నాయకురాలిపై వ్యాఖ్యలు అనైతికం!

కోట నీలిమకు అసదుద్దీన్ ఒవైసీ బహిరంగ క్షమాపణ చెప్పాలిరాజకీయ విమర్శలు వ్యక్తిగత గౌరవాన్ని కించపరిచేలా ఉండకూడదుటీపీసీసీ డాక్టర్ సెల్ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి. శివకృష్ణ డిమాండ్ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమపై ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలు అనైతికమని టీపీసీసీ డాక్టర్ సెల్ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి. శివకృష్ణ తీవ్రంగా ఖండించారు. రాజకీయ విమర్శలకు ఒక హద్దు ఉంటుందని, ఆ హద్దులు దాటి మహిళా నాయకురాలి వ్యక్తిగత గౌరవాన్ని కించపరిచే విధంగా మాట్లాడటం ఏమాత్రం సమర్థనీయం కాదని ఆయన పేర్కొన్నారు. వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని డాక్టర్ కోట నీలిమకు అసదుద్దీన్ ఒవైసీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డాక్టర్ జి. శివకృష్ణ ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు, నాయకుల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు సహజమని అన్నారు. ఒక నాయకుడు చేసే రాజకీయ వ్యాఖ్యలకు మరో నాయకుడు రాజకీయంగానే సమాధానం చెప్పాలని సూచించారు. అంతేకానీ రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకొని వారి కుటుంబ సభ్యులు, ముఖ్యంగా మహిళల వ్యక్తిగత గౌరవాన్ని ప్రస్తావిస్తూ వ్యాఖ్యలు చేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. ఉత్తరప్రదేశ్‌లో అసదుద్దీన్ ఒవైసీ రాజకీయ కార్యకలాపాలపై రాజ్యసభ సభ్యుడు పవన్ ఖేరా వ్యంగ్యంగా స్పందించిన నేపథ్యంలో ఒవైసీ ఆయనపై రాజకీయ విమర్శలు చేయాల్సి ఉందని శివకృష్ణ అన్నారు. పవన్ ఖేరా వ్యాఖ్యలను తప్పుబట్టాలనుకుంటే ఆయన రాజకీయ వైఖరిని, పార్టీ విధానాలను ప్రశ్నించవచ్చని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించేందుకు, తమ రాజకీయ విధానాలతో విభేదించేందుకు ఎవరికైనా హక్కు ఉందని, అయితే ఆ పేరుతో పవన్ ఖేరా సతీమణి, కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ కోట నీలిమను ప్రస్తావిస్తూ వ్యాఖ్యలు చేయడం సరికాదని స్పష్టం చేశారు.డాక్టర్ కోట నీలిమ తనకంటూ ప్రత్యేక రాజకీయ గుర్తింపు, వ్యక్తిత్వం కలిగిన నాయకురాలని శివకృష్ణ పేర్కొన్నారు. ప్రజా జీవితంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమిస్తూ రాజకీయాల్లో తమదైన ముద్ర వేస్తున్నారని అన్నారు. అలాంటి మహిళా నాయకురాలిపై రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేయడం మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగా భావించాల్సి వస్తుందని పేర్కొన్నారు. రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు ఉండవచ్చని, సిద్ధాంతపరమైన విభేదాలు ఉండవచ్చని, ఒకరి రాజకీయ నిర్ణయాలను మరొకరు తీవ్రంగా విమర్శించవచ్చని ఆయన అన్నారు. అయితే విమర్శలు వ్యక్తుల వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీసే స్థాయికి చేరకూడదని హితవు పలికారు. ముఖ్యంగా మహిళల విషయంలో రాజకీయ నాయకులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించాలని ఒకవైపు మాట్లాడుతూనే, మరోవైపు మహిళా నాయకురాళ్లపై అవమానకర వ్యాఖ్యలు చేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలంటే అన్ని పార్టీల నాయకులు మహిళల గౌరవం, ఆత్మగౌరవం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఇప్పటికైనా అసదుద్దీన్ ఒవైసీ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని డాక్టర్ కోట నీలిమకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. రాజకీయ పోరాటం రాజకీయాలకే పరిమితం కావాలని, వ్యక్తిగత గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలకు స్వస్తి పలకాలని డాక్టర్ జి. శివకృష్ణ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.



చలో మేడారం మహా పాదయాత్రను విజయవంతం చేయండి

ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న

చౌటుప్పల్:(ప్రజా గొంతుక) ఈనెల 22 ఆదివారం ఉదయం 11 గంటలకు మేడారంలో నీ జంపన్న వాగు నుండి సమ్మక్క సారక్క గద్దెల వరకు జరుగు మహా పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వము ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అమలు చేయాలని ములుగు జిల్లా మేడారంలో జరగబోయే మహా పాదయాత్రను విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నలుమూలల నుండి 33 జిల్లాల ఉద్యమకారులు ఉద్యమకారునీలు పాల్గొని విజయవంతం చేయాలని జోగు అంజన్న ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.





హెచ్‌సీయూలో ఫుడ్‌పాయిజన్..39 మందికిపైగా విద్యార్థులకు అస్వస్థత

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 20 (ప్రజా గొంతుక) : గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గురువారం రాత్రి భోజనం పూర్తి చేసుకున్న మెన్స్ హాస్టల్ ఎం, అనెక్స్, ఎన్ఆర్ఎస్ హాస్టళ్లలో 39 మందికిపైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. బాధిత విద్యార్థులు యూనివర్సిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స పొందుతున్నారు. మెన్స్ హాస్టల్ ఎం వద్ద అత్యవసర వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు విద్యార్థి సంఘాలు తెలిపాయి. డీఎస్‌డబ్ల్యూ తెల్లవారుజామున 2.45 గంటలకు హెల్త్ సెంటర్‌ను సందర్శించగా, బాధితులకు మెరుగైన వైద్యం, పరీక్షల్లో వెసులుబాటు, శాశ్వత న్యూట్రిషన్ అధికారిని నియమించడం, అన్ని మెస్‌లలో ఆహార నాణ్యత, పరిశుభ్రత తనిఖీలు చేపట్టాలని విద్యార్థి సంఘం డిమాండ్ చేసిందన్నారు. హెల్త్ సెంటర్ వసతులు మెరుగుపరచడంతో పాటు మెస్‌లలో సిబ్బందిని పెంచాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలంటూ యాజమాన్యని డిమాండ్ చేశారు.

స్వయంభు శ్రీ ఆదిమహా విష్ణు

దేవాలయంలో ఏకాదశి ప్రత్యేక పూజలు

చౌటుప్పల్:(ప్రజా గొంతుక) చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగవరంలో శుక్రవారం స్వయంభు శ్రీ ఆది మహా విష్ణు దేవాలయంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి అభిషేకము, సుదర్శన నారసింహహోమము నిర్వహించిన్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధికి సహకరించిన దాతలు,గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వరకాంతం రంగారెడ్డి సరళ రెడ్డి దంపతులు చేతుల మీదుగా స్వామివారి కొరకు యాభై తులాల వెండి ని దేవాలయ చైర్మన్ వరకాంతశీ జంగారెడ్డి పుష్ప దంపతులకు అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం కమిటీ చైర్మన్ పన్నాల రాజు రెడ్డి, అత్తాపురం వెంకటరెడ్డి, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. శ్రీ ఆదిమహావిష్ణు దేవస్థానం





మియాపూర్ లో ఆశ్రయ వృద్ధాశ్రమ

నూతన భవనం ప్రారంభించిన హరీశ్‌రావు

శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 20 (ప్రజా గొంతుక) : వృద్ధులను ఆదరించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే, శాసనసభాపక్ష ఉపనేత తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మియాపూర్ లోని మయూరి నగర్ లో ఆశ్రయ వృద్ధాశ్రమ నూతన భవనాన్ని శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యతోపాటు సంస్కారం, మానవత్వం, తల్లిదండ్రుల పట్ల గౌరవం ప్రతి ఒక్కరిలో ఉండాలని సూచించారు. తమను కని, పెంచిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. చిన్నారులకు తల్లిదండ్రుల ప్రేమ, ఆప్యాయత అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అనంతరం వృద్ధులు, అనాథ చిన్నారులను పలకరించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. చీరలు, దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసి, ఆశ్రమ నిర్వహణకు రూ.లక్ష విరాళం అందజేశారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయిన తర్వాత వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆశ్రమ జనరల్ సెక్రటరీ షైనా అఫ్రోజ్ మాట్లాడుతూ.. వృద్ధులు, అనాథ చిన్నారులకు సేవ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. నిర్వాహకుల సేవలను హరీశ్‌రావు అభినందించి, ఇలాంటి సేవా సంస్థలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ అధ్యక్షురాలు వహిదా ఖాటూన్, ఉపాధ్యక్షురాలు మంత్రి కలావతి, కార్యదర్శి షైనా అఫ్రోజ్, ఇతర నిర్వాహకులు, మాజీ కార్పొరేటర్ రంగారావు, ఆకుల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, సేవా సంస్థల ప్రతినిధులు, దాతలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.


గౌరవ డాక్టరేట్ అందుకున్న గుడ్డేటి శివకృష్ణ యాదవ్‌కు డాక్టర్ కే. దశరథం అభినందనలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- గౌరవ డాక్టరేట్ అందుకున్న గుడ్డేటి శివకృష్ణ యాదవ్‌కు డాక్టర్ కే. దశరథం హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌరవ డాక్టరేట్ అందుకోవడం ఎంతో గర్వకారణమని, ఇది వ్యక్తి ప్రతిభకు, కృషికి, సమాజం పట్ల ఉన్న అంకితభావానికి లభించిన గుర్తింపుగా భావించవచ్చని పేర్కొన్నారు. శివకృష్ణ యాదవ్ సాధించిన ఈ ఘనత అభినందనీయమని, ఆయన మరిన్ని ఉన్నత విజయాలు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యా, సామాజిక, సేవా రంగాల్లో మరింత ముందుకు సాగుతూ తన ప్రతిభను చాటుకోవాలని అన్నారు. గౌరవ డాక్టరేట్‌తో ఆయనకు మరింత బాధ్యత పెరిగిందని, భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతూ సమాజ అభివృద్ధికి తనవంతు కృషి చేయాలని డాక్టర్ కే. దశరథం ఆకాంక్షించారు. ఈ అరుదైన గౌరవం అందుకున్న గుడ్డేటి శివకృష్ణ యాదవ్‌కు మరోసారి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



ఇందిరమ్మ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్

ప్రజాగొంతుక,చౌడాపూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం'పై శుక్రవారం చౌడాపూర్ మండలంలోని నీరసబ్ తండా, మల్కాపూర్, ఈర్లవాగు తండా గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ఉద్దేశమన్నారు. అర్హులందరూ గడువులోగా నమోదు చేసుకోవాలని కోరారు.పథకం ముఖ్యాంశాలు: బీమా కవరేజీ: కుటుంబంలో సంపాదించే వ్యక్తి (18–59 ఏళ్ల వయసు) మరణిస్తే నామినీకి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందుతుంది. అర్హత ం ప్రీమియం: కుల, మత, ఆదాయంతో సంబంధం లేకుండా తెలంగాణ వాసులంతా అర్హులే. ప్రీమియం పూర్తిగా ప్రభుత్వమే చెల్లిస్తుంది. దరఖాస్తు గడువు: ఈ నెల 19 నుంచి డిసెంబర్ 18 వరకు. నమోదు విధానం: ఆధార్ కార్డు, కుటుంబ సభ్యులు, నామినీ ఆధార్ వివరాలతో గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద నమోదు చేసుకోవాలి.కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎలపాటి అశోక్ కుమార్, సర్పంచ్ నారాయణ, ఉపసర్పంచ్ గోపాల్ నాయక్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి రాము, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్సిములు, నాయకులు నవీన్ కుమార్, లావణ్య, రామాంజనేయులు, సవిత, రాజు, చింగు నాయక్, మాన్య, సలీమ్, దామోదర్ రెడ్డి, వార్డు సభ్యుడు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




ప్రత్యక్ష ప్రజా గొంతుక
TGTEL/25/A1032

రేషన్ కార్డు దారులకు శుభవార్త ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం'లో వెంటనే నమోదు చేసుకోండి

రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి విజ్ఞప్తి

ప్రజా గొంతుక ప్రతినిధి మచ్చ శ్రావణ్ రాయపర్తి, నవంబర్ 20తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే గొప్ప ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' నమోదు ప్రక్రియ ప్రారంభమైందని రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ?ఈ సందర్భంగా ఆయన మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నవంబర్ 19 నుండి ప్రారంభమైన ఈ పథకం నమోదు ప్రక్రియను మన రాయపర్తి మండలంలోని రైతులు, కూలీలు మరియు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలి అనుకోని ఆపద సమయంలో కుటుంబ పెద్ద మరణిస్తే, ఆ బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున గొప్ప ఆర్థిక భరోసా (బీమా రక్షణ) లభిస్తుంది ?కావున అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్లక్ష్యం చేయకుండా మీ రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, మొబైల్ నంబర్‌తో పాటు కుటుంబ సభ్యులలో ఒకరిని నామినీగా నమోదు చేస్తూ సమీపంలోని ప్రభుత్వ కార్యాలయం లేదా మండల కేంద్రంలో వెంటనే దరఖాస్తు చేసుకోవాలి దరఖాస్తు సమయంలో ఎలాంటి తప్పుడు సమాచారం ఇవ్వకుండా పూర్తి వివరాలను సరైన విధంగా నమోదు చేయించుకోవాలి. ఏదైనా దురదృష్టవశాత్తు మరణంఎసంభవించినప్పుడు, నామినీ ద్వారా గరిష్ట బీమా ప్రయోజనం పొందే వెసులుబాటు ఈ పథకంలో ఉందిమన ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని మండలంలోని ప్రతి అర్హమైన కుటుంబం కచ్చితంగా వినియోగించుకుని, తమ కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించుకోవాలని కోరుతున్నాను" అని ఈదులకంటి రవీందర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాల కోసం స్థానిక అధికారులను సంప్రదించి త్వరగా నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు.



శాంతబాయిపాండు నాయక్ కు ఇందిరా గాంధీ కృషి రత్న పురస్కారం

ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 20)సూర్యాపేట: ఉక్కు మహిళ స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 109వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో బహుముఖ సేవలు అందించిన ఐదురికి తెలంగాణ వ్యవసాయ కమిషన్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరా గాంధీ కృషి రత్న పురస్కారాన్ని అందజేశారు. వ్యవసాయ రంగంలో విశేష కృషి చేస్తున్న డాక్టర్ ఎం సుగుణాకర్ రెడ్డి, డాక్టర్ ఎస్.డి శిఖామణి ((వ్యవసాయ శాస్త్రవేత్తలు), దిలీప్ రెడ్డి (పాత్రికేయుడు), లోనావత్ శాంతా బాయి (గిరిజన రైతు), కె లావణ్య (సేంద్రియ రైతు)లను ఎంపి చేసి సిఎం రేవంత్ రెడ్డి శాలువాలతో సన్మానించి మెమోంటోను అందజేసి అభినందనలు తెలిపి అనంతరం ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ వ్యవసాయభివృద్ధికి అందించిన చేయూత, ఆ కాలంలో సాగు రంగంలో చోటు చేసుకున్న అభివృద్ధిపై తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ రూపొందించిన పుస్తకాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర రైతు కమిషన్ ఛైర్మన్ ఎం కోదండ రెడ్డి, కమిషన్ సభ్యులు కె.వి.ఎన్.రెడ్డి, ఎం.భవాని రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. శాంతాబాయిని సన్మానించిన రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి వ్యవసాయ రంగానికి విశేష సేవలు అందించినందుకుగాను, ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరా గాంధీ కృషి రత్న పురస్కారం అందుకున్న సూర్యాపేట మండలంలోని రాజనాయక్ తండా గ్రామ సర్పంచ్, గిరిజన రైతు లోనావత్ శాంతా బాయి పాండు నాయక్ ను శుక్రవారం జిల్లా కేంద్రంలోని వైట్ హౌజ్ లో నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల శాసనమండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ లు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఆరుపదుల వయస్సులో కూడా ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ప్రజాప్రతినిధులుగా కొనసాగుతూ స్వయంగా వ్యవసాయం చేయడం నేటి తరంగం యువ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు గుగులోతు నాగు నాయక్, కౌన్సిలర్ భూక్య కౌసల్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి శిల్పా, ఉప సర్పంచ్ నాగమణి లోకా నాయక్, నాయకులు పెద్దపాండు, శంకర్, భూక్యా బాలాజీ నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

